కృష్ణార్జున సంవాదము

(గయోపాఖ్యానము)

(ద్విపద కావ్యము)

నాదెండ్ల గోపప్రధాని

ప్రణీతము.

గోలకొండ పత్రికాలయమున

ముద్రింపఁబడి ప్రకటింపఁ బడియె.

తూర్పుబజారు

దక్షిణ హైదరాబాదు.

౧౯౩౦.

వెల. ౦-౬-౦

తొలి పలుకు

నేను ౧౦ సంవత్సరముల క్రిందట నిజాము రాష్ట్రమందు కొన్ని పల్లెలలో నించుమించు ౫౦ వఱకు అముద్రిత గ్రంథముల సేకరించి గత సంవత్సరము వానిని హైదరాబాదు రెడ్డివిద్యార్థి వసతిగృహమునకిచ్చి యచ్చటి గ్రంథాలయములో లిఖితగ్రంథముల శాఖ (Manuscriptbranch) నొకదాని నేర్పాటుచేసితిని.

నాచే సంపాదింపఁబడిన గ్రంథములలో నీగ[illegible]వ్యాఖ్యానముండెను. దీనిని ముద్రించుటకై నామిత్రులగు శ్రీ శేషాద్రిరమణకవులు నన్ను ప్రోత్సాహపఱచుటచే దాని నిప్పుడు ముద్రింపఁగలిగితిని. శ్రీ శేషాద్రిరమణకవులు ప్రోత్సహించిన నేరమునకై వారినే దీనికిఁ బీఠిక వ్రాయుటకై కోరితిని. వారు సంతోషముతో వ్రాసియిచ్చిరి. కాని మా కార్యాల[illegible] వారి ప్రమాదమువలన నది పోగొట్టుకొనిపోయెను. ను[illegible]రలు శ్రీకవులను రెండవ పీఠిక వ్రాయుటకై నిర్బంధించితిని. ఇందుముందున దట్టి పీఠికయే! ఈ శ్రమల కన్నింటికిని వారి యెడ నేనత్యంత కృతజ్ఞతాబద్ధుడను. ఆంధ్రులు మమ్మిట్టి గ్రంథముల ముందును ముద్రించి వారికి సమర్పించుటనులలో సహాయ పడుదురని నమ్ముచున్నాను.

ఇట్లు

విధేయుఁడు

సురవరము ప్రతాపరెడ్డి.

హైదరాబాదు

౧౧-౧౦-౩౦

పీఠిక

ఉత్తమకావ్యములలో నొకటిగ నెన్నఁదగిన యీద్వి
పదకావ్యము నేఁటిదనుక ముద్రితము కాకుంట విచారణీయ
ము. శ్రీకృష్ణదేవరాయల కాలమున బయలువెడలిన కావ్య
ములలో నేటికింక నెన్నియో యనుపలభ్యములుగ నముద్రిత
ములుగ నున్నవి. అట్టివానిలో నీకృతిరత్నముగూడ నొకటి.
గ్రంథకర్త గ్రంథాంతమునఁ దన చరిత్రమును సంగ్రహము
గ నీక్రింది విధముగాఁ జెప్పికొనియున్నాఁడు.

ద్వి॥ జానకీవిభుపాదజలజభృంగాయ
మానమానసుఁడు తిమ్మయమంత్రిసుతుఁడు
ధీసమన్వితుఁడు నాదెండ్లశాసనుఁడు
భాసురకీర్తి గోపప్రధానుండు
చారుకృష్ణార్జునసంవాదమొనర
గా రచియించె సత్కవులు నుతింప॥

ఉదాహృతభాగమువలనఁగాక యితరాధారములవల
న నాదెండ్ల గోపమంత్రి నియోగిబ్రాహ్మణుఁడనియు, కౌశి
కగోత్రుఁడనియుఁ దండ్రి తిమ్మయమంత్రి తల్లి కృష్ణాంబికయ
నియుఁ దెలియును. ఈయన కొండవీటి సీమలోని నాదెండ్ల
నివాసియనుటకు ఆగ్రామమునఁగల కొండపయిని గొన్ని లిఖి
తాధారముల బాల్యావస్థలోఁ జూచినట్లు జ్ఞాపకము గలదు.
ఇపుడా యాధారాదికము విస్మృతమైనది. ఈగోపమంత్రి
శ్రీకృష్ణదేవరాయ సార్వభౌముని ముఖ్యమంత్రిశేఖరుఁడగు
తిమ్మరుసునకు మేనల్లుఁడు. అంతియగాదు. తొలుత గుత్తి

దుర్గమునకుఁ బరిపాలకుఁడుగను పిదప కొండవీటి సామ్రాజ్యమునకు రాజప్రతినిధిగను శ్రీరాయలవారిచే నియోగింపఁబడి కత్తికి గంటమునకు సమముగఁ బనిచెప్పిన జగజెట్టి.

నాదెండ్లగోపమంత్రి శాసనములు కొండవీటఁగలవు. ఈయన గుణప్రశంస కావ్యాదికములలోఁ గలదు. ఇంతియ గాక యీయన రచించిన సంస్కృతగ్రంథ వ్యాఖ్యానములు జిజ్ఞాసువులకు వాఙ్మయ భిక్ష ప్రసాదించుచున్నవి. కవియై త్యాగియై భోగియై యీమహామహుఁ డాంధ్రదేశమున కొనర్చిన సేవ యపారమైనది. ఈయన కొండవీటి సామ్రాజ్యమును నిరంకుశముగాఁ బరిపాలించుచున్నందుల కీక్రిందియాధారము చాలును.

"శ్రీకృష్ణ క్షితిపాలవాలిసచివః శ్రీసాళ్వతిమ్మప్రభుః
జామాతృప్రవరే ధరంధరవరే శ్రీగోపమంత్రీశ్వరే
ప్రాదత్తాఖిలకొండవీటి నగరీ సామ్రాజ్యధౌరేయతాం
మత్తేభాశ్వపదాతిసైన్యకలితాంపల్యంకికాంచామరీం"

"శ్రీకృష్ణరాయ నరనాథశిరః ప్రధానః
శ్రీసాళ్వతిమ్మసచివేశ్వర భాగినేయః
నాదెండ్లగోప సచివోనయతత్త్వవేదీ
శ్రీకొండవీటినగరైక ధురంధరోభూత్"

కొండవీటి శాసనము.

ప్రకృతశాసనమున నింకను గోపమంత్రి ప్రశస్తియధి వర్ణింపఁబడినది. సప్తసంతానముల స్థాపితము బడసినటులం

డుఁగలదు. ఈయన యంకిత మొందిన కృతులు దురదృష్టవశమున నేఁటివఱకు వెలువడకున్నవి. గోపమంత్రి పండితవంశ జాతుఁడు. మేనమామయగు తిమ్మయమంత్రి బాలభారతాది గ్రంథములకు వ్యాఖ్యవ్రాసిన ప్రచండ పండితుఁడు. అన్నయగు అప్పయ్యమంత్రి మాదయగారి మల్లనచే రాజశేఖరవిలాసము అంకితము నొంది జీవన్ముక్తుఁడైన ధన్యుఁడు. ఈయన యమాత్యుఁడగు ఊరదేచమంత్రి తెనాలిరామలింగకవిచే ఉద్భటారాధ్య చరిత్రమునంకితముగాఁగొని దేవీ పంచస్తవికి వ్యాఖ్యయొనర్చుటఁ బేరొందినవాఁడు. ఆస్థానవిద్వాంసుఁడగు లోల్లాలక్ష్మీధరయజ్వ సమస్త శాస్త్రపారంగతుఁడు. సంస్కృతమునఁ బ్రచండకవి. సపరివారముగా వాఙ్మయ సేవకై జీవితము వెచ్చించిననాదెండ్లగోపమంత్రి జీవితము ప్రశస్తతరము. గోపమంత్రికవుల నాదరించువాఁడనియు సత్పాలకుఁడనియు శాస్త్రపారంగతుఁడనియు సుందరాకారుఁడనియు మహాత్యాగియనియు వీరాధివీరుఁడనియు గ్రంథాంతరములందుఁగలదు. ఇట్టిరసికరత్నము కావ్యరచనమునకుఁ గడఁగి తన యసామాన్య కౌశలాతిశయమును గవితాకల్పనమునఁ గూడలోకమునకుఁ దెలుపఁబూనుట గొప్ప విశేషము. ప స్వలోపద్యోగము తలసైఁబడినంతన ఆంధ్రవ్యక్తిత్వము మఱపుదెచ్చునేటి కాలముకంటె వాఙ్మయసేవయే యాంధ్రవ్యక్తిత్వ సూచకమని బోధించిన గతకాలమెంతేని ప్రశస్తతరము.

నాదెండ్ల గోపమంత్రి కవితారచనమున మిగులఁ బ్రౌఢుఁడనుటకు ఈకృష్ణార్జున సంవాద మొక్కటి చాలును.

ఆకృతిని జిన్నదైనను గుణాతిశయమున నీకబ్బము సమకాలిక కావ్యలోకమునమిన్న. గద్యోపాఖ్యానకథ కేవల సంవాద రూపము ఒకరితో నొకరు సంభాషించుటయే యుండలి ప్రి ధానాంశము. తుదిఁగల సంగరము దనుక కథయంతయు నిట్లాతె నడచును. ఛందోనియమ బహుళములగు నితర వృత్తములకంటె నిట్టి కథలకు గేయరూపము సాధారణ నియమ మాన్వితమునగు ద్విపద యెంతయుఁ దగియుండును. నవనే వాఙ్మయ విదుఁడు రసజ్ఞుఁడునగు గోపమంత్రి తన కావ్యము ద్విపద నియతితోఁ బూర్తిగావించినాఁడు. ద్విపద రచనము ప్రగల్భతా సూచకము గాదనువాద మొకఁడు కలదు. అది యంతగా బాటింపఁదగినది కాదు. పూర్వాలంకారికులు అది గద్యమే కానిండు పద్యమే కానిండు, రసవద్వాక్య భూయిష్టమైనదె కావ్యమనిరి. రసోత్సేకమున ద్విపద కావ్యమితర కావ్యలోకమున కించుకేనియుఁ దీసిపోవదనుటకు సోమనాథుని బసవపురాణము గౌరన హరిశ్చంద్ర చరిత్రము తార్కాణగా నీయవచ్చును.

«సాధుశబ్దార్థ సందర్భం
గుణాలంకార భూషితం
స్ఫుటరీతి రసోపేతం
కావ్యంకుర్వీత కీర్తయే—" వాభటుఁడు.
«రసాత్మకం వాక్యంకావ్యం"
«రమణీయార్థ ప్రతిపాదక శబ్దఃకావ్యం"

పండిత రాయలు.

ఏతాదృగుదాహృత భాగముల సమన్వయించి మృదు మధుర పదావృతము మనోహర భావోపేతము నగునదియే ఛందో విశేషముతో నున్నను కావ్యమేయను వారి కృష్ణార్జున సంవాదము నాదరింపకపోరు. ఈ చిఱుకబ్బమునఁ గథకుఁ బ్రధానస్థాన మొసఁగఁబడినది. కథ పెంపు దగ్గించు దీర్ఘ వర్ణనము లిందులేవు. వర్ణన సందర్భమునఁగవి కథాంశము విస్మరించిన ఘట్టములిందు గోచరింపవు. యుక్తాయుక్తము సందర్భశుద్ధి సముచితమునగు కథాంశముతో నీ కావ్యము చదువఁ జవులూరునటుల గోపకవి మనోహరముగ వ్రాసినాఁడు. రాత్రి వర్ణనము సూర్యోదయ వర్ణనము సంగర వర్ణనము, పురవర్ణనము ఇందు రసవత్తరములు. గయుని నిష్ఠీవన విసర్జనము, ప్రమాద భూయిష్ఠము. కృష్ణుని శపథము కోప జన్యము. గయుని యాత్మరక్షణాన్వేషణ మాపద్ధర్మము. సుభద్ర రాయభారము ఉభయపక్ష సమ్మేళనాకాంక్షితము. సంగరము కర్తవ్యము. సంగర వారణము త్రిమూర్తుల ధర్మము. ఈయంశము లీగ్రంథమున స్పష్టముగ బోధయగు చున్నవి. సుభద్ర కృష్ణునితో నర్జునుతో భాషించు విధమీ గ్రంథమున సముచితముగ సమయోచితముగ నున్నది. శ్రీకృష్ణ యర్జునుని ప్రత్యుత్తరము గూడ నున్నది. కథా వస్తువును పెంచి సమయోచిత వర్ణనములతో నలంకరించుటయే యుక్తమకవి లక్షణము. ఈ నియతి పాటించిన కవులకు అనుకరణముతో నించుకేనియుఁ బనియుండదు. [illegible] ఉపజ్ఞవెల్లి విరియుచుండును. కేవల కథాంశమునే నాద్యంత

గోపకవి లక్ష్యమున నుంచి గ్రంథరచనమునకుఁగడంగిన కతన పూర్వోక్త సుగుణము లన్నియు నీకృష్ణార్జున సంవాదమున నిమిడినవి. ఆంధ్ర వాఙ్మయమున నిట్టికథా ప్రధాన గ్రంథ ములు పురాణయుగమునఁ దఱుచుగను ప్రబంధ యుగమునఁ గ్వాచిత్కముగను గలవు.

ఈ గ్రంథమున సందందు జాతీయములు లోకోక్తులు కవి సందర్భోచితముగఁ బొందపఱచినాఁడు.

"కోడఁగోని పులిమీఁదఁ గోలచాచెడిని"
"నలినిక్షీరోదక న్యాయమైయుండ"
"ఎందును బెరటిచెట్టెవ్వరికైన మందుగాదు"
"గోరుచుట్టుమీఁద రోకటిపోటు"
"తంగేటిజున్ను రాధాభర్తమనకు"

ఇట్టివె ఇంకఁ గొన్నియుఁ గలవు. సంభాషణములలో సరసము నిరాఘాటమునగు మృదుశైలియు వర్ణనములలో నీపత్కఠినశైలియు ననువగు తావుల రసోచితముగ నిక్కవి నెలకొల్పినాఁడు.

తేటతెనుంగు టల్లలికల కుదాహరణము.

"వినవయ్యరుక్మిణీ విభుఁడునీకడకు
పనిచినవచ్చితిఁ బాండుకుమార
జలజాక్షుతోడనీ జగడమేమిటికి
బలవద్విరోధంబు భావ్యంబుగాదు
నలినిక్షీరోదక న్యాయమైయుండ
వలనదేకైటభ వైరియునీవు"

సంస్కృత రచనమున కుదాహరణము
“సైకతాంచలోద్భవ పవమానచలిత
పాటలప్రసవకుళాది పాదపప్రసవ
సంక్షేపసంస్రుత చారుమకరంద
బిందుప్రపరంపర వృష్టిపై దొరుగ”
“కమనీయకింకిణీ ఘంటికాలోల
విమలరత్నప్రభా విలసితచక్రి
శుకపక్షవర్ణ భాసురజవనాశ్వ
సకలాంగసంయుత స్యందనంబెక్కి.”

గ్రంథమంతయు రసవత్తరమగు గ్రాంథిక భాషలో నున్నను గొన్ని తావుల యతిభ్రంశములు అపశబ్దములు కనుపించు చున్నవి. పంచమోములు, భృకుటి, పదములు రెండును దుష్టములు. ప్రత్యంతర సహాయమునఁ గాని వాని సుస్వరూప నిర్ణయమునకు వీలుండదు. “గెంటకయామ్యఁ జీప ప్రైడు” అను తావున యతి తొలంగినది. లేఖక ప్రమాదమునఁ బాతను మార్పుజెందెనేమో? మిగిలిన లేఖక ప్రమాదములు ముద్రణస్ఖాలిత్యములు యథారూపముగఁ బాఠక లోకము సంస్కరించుకొనఁగలదు.

ఈ గ్రంథకర్త కృష్ణదేవరాయలకుఁ బ్రతినిధిగావునను తిమ్మరుసుమంత్రికి మేనల్లుడుగావునను కాలనిర్ణయము సులభముగఁ జేయవచ్చును. నాదెండ్లగోపమంత్రి కొండవీడు పాలించినది (శా. శ ౧౪౩౭—౧౪౫౫) క్రీ. శ 1515-1533 వఱకని కొండవీటి దండకవిలెలోఁ గలదు. తిమ్మరుసుమంత్రి

క్రీ. శ ౧౭౧౫ జూను ౨౩ తేదికి సరిపడు శా॥ శ ౧౬౩౭ ఆషాఢశుద్ధ ద్వాదశినాఁడు కొండవీడు జయించెను. వెంటనే రాజప్రతినిధిగ నేర్పడియుండెఁ గాన నీదండకవిలెలోని కాలము విశ్వసనీయము కానోపు. ఈమధ్యకాలమున కృష్ణార్జున సంవాదము పూర్తి చేయఁబడినటుల విశ్వసింపవచ్చును. ప్రబోధచంద్రోదయ వ్యాఖ్యయు నీకాలముననె యిక్కవి రచించినట్లు తోఁచుచున్నది.

హైదరాబాదు రెడ్డివిద్యార్థి వసతిగృహమున గొప్ప గ్రంథ నిలయముగలదు. దాని క్షేమాభివృద్ధుల నరయు శ్రీసురవరము ప్రతాపరెడ్డిగారు సేకరించిన లిఖితగ్రంథసముదాయములో నొకటిగ నీకృష్ణార్జున సంవాదమున్నది. గ్రంథ ప్రశస్తి మేముగ్రహించి ప్రకటించుట యత్యావసరమన్నంతనె శుద్ధప్రతివ్రాసి సంస్కరించి ముద్రించి ఈప్రతి యాంధ్రలోకమునకు సమర్పించుటలో శ్రీ ప్రతాపరెడ్డిగారెక్కుడు శ్రమ పడిరి. మదరాసు ఓరియంటలు లైబ్రరిలోఁ దక్కనెచటను నీగ్రంథమునకుఁ బ్రత్యంతర మున్నటుల గోచరింపలేదు. మదరాసులోని ప్రతియు అసమగ్రమని వాఙ్మయ సూచికవలనఁ దెలియుచున్నది. జీర్ణగ్రంథము చేయిజాఱిపోకముందె ఆంధ్రలోకమున కర్పించిన ప్రకాశకులు కృతజ్ఞతా పాత్రులు.

ఇట్లు భాషాసేవకులు

శేషాద్రిరమణకవులు

శతావధానులు.

నందిగామ
1-1-1929

శ్రీరస్తు.

కృష్ణార్జున సంవాదము

శ్రీరామచంద్రుడు నార్జిత కృపాసాంద్రుడు
నీరద సమవర్ణు నిఖిల సంపూర్ణు
నలఘు జయోత్సాహు సాధుజన స్నేహు
దళితశంకరచాపు దమనప్రతాపు
శరధిగంభీరు కౌసల్యాకుమారు
సారజయస్తుతి పాత్రు సమరాగ్రజైత్రు
కరుణా సముద్రు భక్త జనౌఘ భద్రు
వరమౌని గణమిత్రు వనజాతనేత్రు
భావించి సేవించి బహుపూజనములు
గావించి మిగుల వినయంబు పెంచి
యేణాంకధరుని గణేశుని గొలిచి
వాణీమహాదేవి వర్ణన చేసి
మేదిని గవితా సమిద్ధులై మెఱయు
ఆదిమ కవులను నంతటం బొగడి
చారు కృష్ణార్జున సంవాద మొనర
గా రచియింతుఁ దత్క్రమ మెట్టిదనిన:—

కథాప్రారంభము

మును నైమిశారణ్యమున శౌనకాది
మునులు సూతుని జూచి మురవైరి దొల్లి
గయుని కై విజయుతోఁ గలహించి విశద
మయిన నే విధమునఁ గాచి రక్షించె
నంతయు వినిపింపుమనిన సూతుండు
సంతోషమున మాని సమితి కిట్లనె.

—: ద్వారకా పురి వర్ణన :—

శ్రీకర వస్తు విశేష సామగ్రిఁ
బాక శాసనపుఁ బ్రహసించి చాల
కనక సౌధములు విఖ్యాత సాలములు
ఘన తోరణములు చక్కని వారణములు
ఘన కేతనములు విప్ర నికేతనములు
విహిత వర్తకులు ప్రవీణ నర్తకులు
వస్త్ర చిత్రములు రాజన్య గోత్రములు
పద్మ నాయకులు చూపట్టు గాయకులు
తగిన వాహములు సంతత వివాహములు
నెగడు కోడులును మాణిక్య వేదులును
తెలుఁగు గానములు యోషిద్వితానములు
గలిగి యొప్పెడు ద్వారకా పురిలోన.

—:కృష్ణుడు వైనతేయమున కరుగుట:—

ఆ చక్రవాళ శైలావృత వసుమ
తీ చక్రవినుత పార్థివ నికురుంబ
మౌళి సముజ్జ్వల మహిత మాణిక్య
జాల భాను ప్రభా పటల విస్మేర
పాదారవిందుఁడై పరగి కృష్ణుండు
యాదవ వృష్ణి భోజాన్వయుల్ గొల్వ
గమనీయ హస్త కంకణములు మెఱయ
రమణులు పింజామరంబులు వీవఁ
గలిత నానారత్న కాంతులు మెఱయ
గొలువు కూటంబునఁ గూర్చున్న వేళ
వనపాలుఁడొక్కఁడు వచ్చి కరములు
మానుమ కుక్క తెన్నఁడు మోపని పండ్లు
తుమ్మెద పొదవలు దోఁకొననట్టి
కమ్మ పువ్వులు పెక్కు కానుకలిచ్చి
దండ ప్రణామంబు తగ నాచరించి
నిండు మనంబుతో నిలచి యిట్లనియె.
జగతీశ! యిపుడు వసంతాగమమునఁ
జిగురించె నుద్యానసీమ భూజములు
పూచె లాటములును బూచె సంపెంగలు
పూచెఁ బున్నాగముల్ పూచెఁ బూగములు
పూచె నశోకముల్ పూచెఁ జూతములు
పూచెఁ గింశుకములు పూచె బూరుగులు

మొగ్గఁ బువ్వుల మునిఁగింపై దోర
అగ్గలమై ఫలమంపుఁ గ్రిక్కిరిసి
కన్నుల పంటవై కరము శోభిల్లు
చున్నఁ బుడు చూడ నుద్యానము" ననఁ
మనసిజ గురుఁడంత మదినుత్సహించి
ఘనమైన పచ్చల కడియంబు లిచ్చి
వనపాలు మున్నుగా వనమున కనిచె
వనము గనుంగొన వలచి యా ప్రొద్దు
వారిజాక్షుండు కొల్వు వారల ననిచి
భోరునఁ దానంతి పురమున కరిగి
వేఁనుగా భూషణాంబర లేపనములఁ
చెలువగ్గలింపఁ గైసేసి యేతెంచి
కలయ పూసినయట్టి కమ్మఁ గస్తూరి
వలపులంతెంత దువాళంబు సేయ
రహిఁ గంఠమున నిండ రత్నహారములు
మహిత రోచుల వనమాలిక బొదవ
నలువగ్గలింప కర్ణమ్ముల నిడిన
తెలివైన యాణిముత్తెముల చౌకట్లు
నిండారు నొసపరి నిగ్గులగ్గములు
గండమండలమునఁ గడుఁ బిసాళింపఁ
దలఁ జుట్టినట్టి చిత్తరపు బంగారు
జలము నించిన పాగ చాయలుమీర
వర రథారూఢుఁడై వాసుదేవుండు
తురగసింధుర భటస్తోమంబు గొలువ

హితులు మంత్రులు పురోహితులు సేనాధి
పతులు సామంతులు పౌరులు గొలువ
వలరాజు భృత్య జనతను బోలి
పొలుచు చక్కని పువ్వుబోణులు గొలువ
బారువీణా వేణు శంఖ మృదంగ
భేరీ రవంబులు పెల్లు మ్రోయంగను
రమణా నాట్యాతులు హస్తంబులు మానస్సు
రమణతో నేను ధారుణి నడపింప
దేవతాధిప ముఖ్య దిక్పాల వినుత
రైవతకాచల ప్రాంతంబుడాసి
భూలోక విదితమై పొదలు హింతాల
తాల ఖర్జూర మందార తమాల
హాలూర వట పిచుమంద రసాల
సాల కదంబ కాశ్వత్థ పున్నాగ
నాగకేసర కురంటక జంబుపూగ
భోగ సంకీర్ణమై పొలుచు నవ్వనము
వేడుకలోఁ జొచ్చి వెంగలు హితులు
గూడుక విహరించి కొంత ప్రొద్దునకుఁ

—; రాత్రి వర్ణన ;—

గర మొప్ప నల శీత కరురాకఁ గోరి
తరణి యర్ఘభేరి మోదమున చాటించి
పనివడి యపర దిగ్భామ మ్రోయించె

[illegible] పశ్చిమాంబుధి నర్కుండు గ్రుంకె
[illegible] రాజు రాకకు యామినీ రమణి
[illegible] యంబరమున కొలువు కూటమున
[illegible] గట్టిన [illegible]
[illegible]
[illegible] సంధించినట్టి
[illegible] పాలింపుచుండ
[illegible]
[illegible]
[illegible] దశదిశ [illegible]
[illegible] అంబరమున నిల్చె
[illegible] ప్రాంబర సతీమణి [illegible]
[illegible] ప్రాక్కామినీ పద్మ
[illegible] రమణీయమై [illegible]
రాగంబుతో నిండు రాజుదయించె.
కృష్ణుడు ముక్కోటి భామరా రాత్రి
తృప్తిగ కాలోచిత క్రియల్ దీర్చి
సమారాధనమున నాప్త సఖులును దాను
సమ్మదిని భుజియించి నిద్రించెనంత

—: కృష్ణుడు సూర్యుని కర్ణాభరణము లిచ్చుట :—

వనువడి యుదుగక పద్మినీ లక్ష్మి
మును నోచినట్టి నోము ఫలంబనంగ

ఆదిత్య మండలం బల్లనఁ బొడిచె
నాలోన మేల్కాంచి హంస రథాంగ
రోలంబకా నికురుంబ నాదముఁ
కైరవేందీవర కమల కల్హార
చారు పరాగ సంచయ సౌరభంబుల
వరల నచ్ఛటి సరోవరమున కేగి
తరి శౌరి కాలోచిత క్రియల్ దీర్చి
పఁచిన బహళి తా[illegible]ంబుతోడ
నంబుజాప్తునకు నర్ఘ్యము లిచ్చు చోట

— గయుని వృత్తాంతము —

చారు నానారత్న జాల విచిత్ర
హార కాంచన పుష్పకా భూషుఁడగుచు
గయుఁడను పేరిటి గంధర్వుఁ డొకఁడు
రయమున నభ్రము తా[illegible]ఁ గొలువ
వినువీథిఁ జనిచని నిజ న[illegible]
జెనసి యొనర్చె నిష్ఠీవనం బపుడు
అది వాయువశమున నరుదెంచి చాల
చెదరి మురారి దోసిటిలోనఁ బడిన
ఉదరి కోపించి మిన్ను[illegible] చూచి
వెదకి యెవ్వరు లేమిని విస్మయం బంది
యున్నంత యప్పుడా యుదక మధ్యమునఁ
దిన్నని గతి జలదేవత వలికె.

ఓ దేవతారాధ్య! యీ భక్తవరద
యీ దుష్టవర్తను నెఱిఁగింతు వినుము
శ్రీ నిషధాచల శిఖరంబునందు
మానితమైయొప్పు మణి నగరంబు
ప్రణుతికి నెక్కిన పట్టణంబేలు
మణిమంతుఁడను దానవుండు దైత్యవృత్తి
గయ నామధేయుండు కమలజుఁ గూర్చి
అయుతాబ్దములు ఘోరమైన తపంబు
గావించి వరములఁ గాంచి గర్వమున
దేవేంద్రముఖ్యులఁ దృణముగాఁ జూచు
పుష్పగంధములు తాను బొలుపగ్గలించి
పుష్పకారూఢుండై పొదలిన వేడ్క
నఖిల లోకంబులయందుఁ జరించు
నిఖిలేశ వాఁడు వానేఁడిట్లు సేసె?

—కృష్ణుని ప్రతిజ్ఞ—

అని జలదేవత యత్తెఱంగెల్లఁ
దనకుఁ జెప్పుటయు రౌద్రస్ఫూర్తి నిగిడి
పటపట బ్రహ్మాండ భాండముల్ పగులఁ
జటులత కోపించి చక్రాయుధుండు
బలభద్ర సాత్యకి ప్రముఖులఁ జూచి
పలికెను—వినుఁడు నా ప్రతిన చందంబు
ఉర్వి సూర్యార్ఘ్యంబు లొనరించు వేళ

గర్వాంధుఁడగుచు విష్ణుంబు గాదించె
కన్నులఁ గానఁడు కడుపొట్టిగొవ్వి
తన్ను దా నెఱుఁగక తానును దేవుఁడ
నిట్టి దురాత్ముని నెట్లు చంపుదుఁగ
బట్టి చంపుదు దిట్టి పోనీక
త్రిదశులతోఁ గూడ దేవేంద్రుఁ డేని
గదిసి యీఁడకు వచ్చి కాచిననైన
అమిత సంయమి బృంద మందఱుఁ గొల్వఁగ
కమలాసనుఁడు వచ్చి కాచిననైనఁ
బ్రమథ వర్గముతోడ ఫాలలోచనుఁడు
గమకమై యెదుఁ జొచ్చి కాచిననైన
నీ దేహ జగముల నెందుఁ జొచ్చినను
దారుణతర చక్ర ధారచేఁ ద్రుంచు
వెడపక యీ పూన్కి నిడేర్పకున్న
పుడమిచే వసుదేవ పుత్రుండఁ గాను.
అని ప్రతిజ్ఞయొనర్చి యమున్నహా నగసి
మున జలంబుల గ్రుంకి కమలలోచనుఁడు
రమణీయ ధౌతవస్త్రములు ధరించి
కమల మిత్రునకు నర్ఘ్యము లిచ్చుచుండె.
అంతట గయుఁడు మహా వేగమునను
నింతయు నెఱుఁగక యేఁగు నవ్వేళ
నాకాశవాణి యిట్లనియె నాతనికి

—ఆకాశవాణి గయుని కెటింగించుట—

కై కోటి మిన నుమ్మ గయుడ నా పలుక
నిష్ఠాగరిష్ఠ సేవ చేసినను
నిక్కార ఏకశిలా ఏంబు సేవజాప్తునకు
హరి యక్షమునున్ చో నంజలి ఘటింప
జగదేకాస్త్రు విశ్వరి ప్రకటింప గావించెను
కాత్రున సెహిని కమల గర్భునకు
నిజ దొంగచింప్రు మిక్కువుము పోయి
ఆకాశవాణి వాక్యములకు బెదరి
వినఁడిద్ది గయుడును విశుద్ధుడై యోగ
నిష్ఠుక యోగింప్రము [తెల్లరు] చాల
నమ్మతిగా వించు నత్య లోకమున
కౌండిన్య కణ్వ మార్కండేయ కపిల
శాండిల్య వసి మాంజాయన వ్యాస
బృహస్పతి కాగస్త్య పులహ మాతంగ
మాండవ్య శౌనక మైత్రేయ జహ్ను
గాలవ కౌశిక గౌతమ మంద
పాల పరాశర జాబాల మౌద్గల్య
వరతంతు కశ్యప వామదేవాత్రి
హారిత రోమజ ముఖ్యులైన సన్మునులు
నలువొందఁ దిథివార నక్షత్ర యోగ
ముల కరణంబుల బుధులు సంబుధుల
నూన్ప తాన్ప్రతముల సుఖదుఃఖములను

బూని ప్రవర్తించు పుణ్య పాపములు
మొదలుగా నిన్నియు మూర్తివంతముగ
నాదవు వేడుకఁ గొల్వ నొప్పారు వానిఁ
బరితోషమునఁ గాంచి ప్రణమిల్లి శ్రీకృ
గరములు మొగిడించి కడఁకనుతించె

—గయుఁడు బ్రహ్మతో మొఱలు చెప్పుకొనుట—

సగుణ నిర్గుణ రూప సత్య స్వరూప
నిస్సీమాంగ సంవేద్య నిఖిల లోకాధ్య
పరమ కృపాస్వాంత భారతీకాంత
పరముని స్తుతిపాత్ర వసునిభగాత్ర
అనుచు సన్నుతిచేసి యబ్జలోచనుని
ఘనమైన ప్రతిన వేగమె చెప్పుటయును
గనక గర్భుఁడు విని కరుణారసంబు
కనుగవల దొలఁగ గయుని కిట్లనియె.
వసుధ భారము మాన్ప వలసి కృష్ణుండు
వసుదేవ తనయుఁడై వరలి జన్మించె
యశమొంది నరసింహుఁడై యా హిరణ్య
కశిపుని బట్టి నఖంబుల వ్రచ్చె
అదరి భార్గవ రాముఁడై జనియించె

మహిమాంక మమ్మోను మాటలు నృపుల
పరిరక్ష రాముఁడై తానుద్భవించి
పరికించు శిరములు ధరణిపైఁ గూల్చి
పరసతి పెక్కు రూపంబుల నటియు
పరబుద్ధి దుష్టవర్తనుల దండించె
అట్టిమ జగద్వంద్యు డతఁడాదిమూర్తి
ఆతఁడు మాయలకెల్ల నాదికారణము
దానిని సేవిన ముక్తి యిత్తు ప్రతిజ్ఞ
సత్తెఱుంగున మాస్వ నెవ్వరి నరయు
ఆ నీలకంఠుఁడే యిట నీకు దిక్కు
గాని యన్యులచేతఁ గాదది యనుచు
పొమ్ము శ్రీ కైలాస భూధరంబునకు
సమ్మహాదేవు దయాసిద్ధిఁ గొలువు”
అని బుద్ధి చెప్పి చయ్యన వీడుకొలుప

—గయుఁడు కైలాసమున కేగుట.—

చనిచని యాతఁ డీశ్వరగిరి డాసి
కనుపట్టి తన పుష్పకము డిగ్గివచ్చి
చనువుగాఁ గొదమ్మి యాకలిదీర
కనియె నపుడు మహా కైలాస నగము
ఆ వెండి కొండకు నెనయైన కొండ

భావింప జగములోపల నొండు గలదె:
అనుచు దగ్గరి మ్రొక్కి యగ్గిరి యెక్కి
తన విచారము దక్కి తా భక్తి మొక్కి
వారసి తుంబుర నారదులు సేయు మధుర
తరము లైనట్టి గీతంబుల వినుచు
చిత్తరంబున వచ్చి భృంగీశుడాడు
నుత్తర తాండవంబొనర జూచుచును
నొద్ద మిక్కిలి డాసియున్న గణేశు
ముద్దు చెక్కులు కరములు నివురుచును
భైరవ గుహ వీరభద్రుల సాక
సారెకు వీక్షించి సంతసింపుచు
ప్రమథ వరుల విన్నపము లియ్యకొనుచు
నసుర సందోహంబు నాదరింపుచును
సత్వమైన పసిడి బెత్తము పూని నంది
పలుదెఱంగుల బరాబరులొనరింప
గరుడ కిన్నెర యక్ష గణరాజ సాధ్య
సుర సమూహములచే సొబగైన దాని
ఘనరంగ వల్లులు కనుపట్టు దాని
అనవద్య విద్యల నలరెడు దాని
భూరి సౌరభ్య కర్పూర పరాగ
పూరిత విధులచే బొడవైన దాని

విపణి మార్గంబుల విలసిల్లు దాని
విపుల పుణ్యాంబుల వెలుగొందు దాని
చూచిన యానంద సుఖకేళి దేలి
కడు రమ్యమైన శంకరు హజారంబు
కడచి యా ముందటఁ గాల కంధరుని
అవసరంబేమని యరసి చెప్పించి
అవల నత్యంత ప్రియంబున నచట
నందికేశ్వర భృంగినారద ప్రముఖ
బృందారకాదిత్య బృందంబు గొలువ
కాలకంబుగ్రీవ కంకాళ హేమ
పాల చండీశ్వర భక్త హింకాళ
కాకోలధర మహాకాయ నికుంభ
గోకర్ణ ధూమ్రాక్షకులుం మొదలైన
గణముఖ్యులెల్ల సంగతితో భజింపఁ
బ్రణుత నానారత్న భద్రపీఠమున
హార మాణిక్య సింహాసనాగ్రమున
గౌరీ సమేతుండై కౌతూహలమున
పేరోలగంబు గంభీరత నున్న
నా రాజశేఖరు నల్లనఁ జేరి
భయభక్తి వినయ సంభ్రమ చిత్తుఁడగుచు
నయుఁడు సాగిలి మ్రొక్కి కరములు మొగిచి,
జయచంద్ర కోటీర! జయఫణిహార!
జయ నిర్జితానంగ! జయ కృపాపాంగ!

జయ మేరు కోదండ! జయ విష్ణుకాండ!
జయ గిరిజాధీశ! జయ పరమేశ!
జయజయ నిటలాక్ష! జయ గణాధ్యక్ష!
పుట్టింపఁ బోషింపఁ బాడవణఁగింప
పట్టైన యా పరబ్రహ్మంబు నీవ!
యోగంబులును నీవ యుపధులు నీవ
భోగంబులును నీవ పుణ్యము లీవ
నగములు నీవ పన్నగములు నీవ
నిగమంబులును నీవ నిఖిలము నీవ
ప్రణుతికి నెక్కుడై పరగ నిన్నర్థి
గణుతింప నేర్తునే కైలాసవాస
అని పెక్కు భంగుల నభినుతించుటయుఁ
గనుగొని శంభుఁడా గయుని కిట్లనియె.
"ఇరవొంద నెపుడు నీ వేడు లోకములఁ
జరియించు గంధర్వ సార్వభౌముఁడవు
ఎన్నఁడు లేదు నీకేమిటి వలన
నున్నంత కాంతి లేకున్నది చూడ
నీకసాధ్యము లేదు నిఖిల లోకముల
నీకిట్టి దైన్యంబు నేఁడేల కలిగె
వినిపింపు నాకు నీ వృత్తాంత మెల్ల"
అని యానతిచ్చిన నతఁడిట్లు పలికె
"నెఱుఁగక యపరాధ మేనొనరింప
నతిమతి కోపించి హరినన్ను జంపఁ

ప్రతిన పట్టుబయునే భయమునఁ గుంది
గతిచెడి మొఱలిడు వేగంబ వచ్చితిని
కావుము నన్ను నో కరుణా సముద్ర”

నావుడు కంభుండు నగుచు నిట్లనియె

“అర్జున క్రీఁడన పద్మ్యాఁడనఘుఁడభీష్ముఁ
నన్నయుఁ గాని నారాయణమూర్తి
భావించె కార్యంబు దలగించు కొఱకు
నా భక్తికై కృష్ణుఁడై పుట్టినాడు
చేకొని కృష్ణుండు చేసిన ప్రతిన
వాకుఁ దిప్పఁగఁబూన న్యాయంబు గాదు
అట్టి వానికి నేఁగుమా యదువంశ”

నతి నిక్క చుంచెడి వాల ముంచెని
అని పెనుగొలిపిఁ నదరించి గయుఁడు
తన మది భీతిల్లి తలపోయఁ దొడఁగె
నెల్ల లోకములకు నేలికై యుండి
చెల్లఁబో కటకటా శిష్యుఁడును నేఁడు
చేపట్టి నన్ను రక్షింప లేఁడాయె
బాపురే దైవంబు పగవాఁడుఁ గూడె
నాపటు జంపు జనార్దను నెదుట
బోదురె మఱి పాఱి పోదురుగాక
యిలపులి దాసర్ల కిడియెడ ననిప
వలనేది నమ్మి పోవచ్చునే చెపుము
వంతంబుచెడి పట్టుబడిపోయి పిదప

చింతింప గతజల సేతుబంధనము
తనపూర్వ కర్మంబు ధాతకునైన
ననుభవింపక తీర దనిమున్న వినమె
మర్త్యపదోలంగియా మాయదైవంబు
నిర్యాణకాలంబు నేఁడిట్లుచేసె
పిడుగునఁబోలునీ బెడిదంపువార్త
తడయక కర్ణరంధ్రములనుబడినఁ
గన్నవేల్పులనెల్లఁ గడఁగి ప్రార్థించి
మున్నుగా బెక్కు నోములనోచి కాంచి
పెద్దకాలమునన్నుఁ బెనిచినమమత
దద్దయునగనొంది తల్లియే సంగునా
పెరిమితో నొకయేట పెంచెను వాని
మురువుగా నన్నొకపూఁటనే బెంచి
గుణవంతుడనిచాల గొనియాడుచుండు
మణిమంతుఁడేమని మఱుగునో చంద్రి
"కంఠాసన్నిభ నేఁడు కౌగిలి బాసి
నంతనే నిమిషమైన యుండునాకు"
ననెడు ప్రాణేశ్వరి యకట యేభంగి
దినములుగడిపెడి తీవ్రవేదనల
నుడుగక చేసిన యుగ్రతపంబు
అడవిగాసిన వెన్నెలయ్యెఁబోనేఁడు
అనితలపోసి హుమ్మని వెచ్చనూర్చి
కనుఁగవ బాష్పముల్ గ్రమ్మచున్నంత

-:నారదుడు గయుని కుపాయము చెప్పుట:-

అరవిందభవసూతి యచటికేతెంచి
"నారాయణుండును నరుఁడును ననఁగ
నారూఢిఁబరగి నారాదిదివ్యమునులు
బలిసిభూభారంబు బాపెడికొఱకు
నలరికృష్ణార్జునులై పుట్టినారు
ఆచక్రపాణికి నడ్డమైసవ్య
సాచినీప్రాణంబు చయ్యనఁగాచుఁ
బామ్మగంధర్వేశ భూలోకమునకు
నమ్మునావచనంబు" నావినిగయుఁడు
తనలోననొక్కింత తడవుచింతించి
వినయంబుప్రియమును నెరపునగమర
ననిమిషలోకసంయమికి నిట్లనియె
"వినవయ్యమునినాథ విన్నవించెదను
మచ్చికఁ పార్థుఁడమ్మధువిరోధికిని
నచ్చెలికాఁడని నీవెచెప్పితివి
అర్జునుపాలికే నరిగిననన్ను
దుర్జయుండనిపట్టి తోడ్తోజాత్కునకు
నొప్పగించిన మఱియోమునినాథ
తప్పదే కార్యమెంతయు విచారింప
నామహామహులైన హరపితామహులు

ఈమొఱఁగావలె కిపుడున్న వారు
మనుజ మాత్రుఁడునన్ను మఱికావఁగలఁడా"
అనుటయు నారదుం డతనికిట్లనియె
" అనుపమ బాహుబలాధికునరుని
మనుజమాత్రుండని మదిఁదలంపకుము
మగటిమియదు వీరమం కలిఁదఱిమి
తెగువమీఱ సుభద్రఁ దెచ్చెవేవేగ
ఖాండవంబునుగాల్చి గాండీవమునను
కాండానలమున నాఖండలుదఱిమె
అతుల దిగ్విజయంబునందు దేశాధి
పతులచే నెల్ల కప్పంబులుగొనియె
" శైలజాపతి సనిమెచ్చఁజేసి
పాశుపతాస్త్రంబు బొటించి తెచ్చె
భవ్యంబుగాది క్పాలురచేత
వ్యబాణంబులు తేకువఁగాంచె
కాలకేయనివాత కవచాదిదైత్య
పాలుర నెల్లనుబట్టివధించె
రభసంబుతోఁజిత్ర రథునిగంధర్వ
విభుఁబరాజితుని గావించెఁబోరాడి
నెమ్మిఁగిరీటికి నినుఁగాను బెంత
పొమ్ము తక్కినవెట్టి బుద్ధులుమాని

అతఁడు ద్వైతవనంబునందు నే ప్రొద్దు
మతిభయంబంది ధర్మతనూభవునకు
బవన నందనునకుఁ బాంచాలసుతకు
కవలకునావలి గాలియుమీఁద
మీవుల నెన్నండేని మించివీచుటకు
రాకుండ నుండు బరామరిసించి
తేకువ నాతండు దేవేంద్ర నిభుండు
ఆతనికడ కేగుమని మరగించి
ఆహూషియోగ విద్యావిశారదుఁడు
నారదుఁడేగిన నయముగా గయుడు

—[గయుఁడర్జునుని శరణుఁజొచ్చుట]—

భావంబు చెలఁగ పుష్పకమును నెక్కి
నావిరితా ద్వైత వనమున కేఁగి
యేచితమ్మొదలకు నిరవుగామిగుల
బూచినసహకార భూజంబునీడ
దక్షించి యుగ్ర తపంబును బెరయ
బిట్టుగాండివము మోపెట్టినవాని
వాఁడిమీరిన షాడవాతియమ్మోర్చి
షోడిగావలకేలఁ బూనిన వాని
ఘనతర శాస్త్ర మార్గణములపొదులు

వెనుకదిక్కునఁజాల విలసిల్లువాని
తొలుకరి మెఱుపు తోఁదులఁదూఁగువాని
గలిగిన జిగిమించు కాయంబువాని
జలజసంకాశ లోచన యుగళమునను
పలుమాఱు గెళవులు పరికించువాని
గంభీరమూర్తియై కనుపట్టువాని
బలువైనయాజాను బాహులవాని
పొలుపొందుభూతి త్రిపుండ్రంబువాని
జంభారిఁబోలిన చక్కనివాని
గంభీరమూర్తియై కనుపట్టువాని
విశ్వచ్చుజగదేక వీరుని గయుఁడు
నవ్వుదవ్వులఁగాంచి తద్దయు వేడ్కఁ
బెన్నిధానముగన్న పేదచందమున
నున్నఁబుష్పకమును నొగిడిగ్గివచ్చి
అకలంకభక్తి సాష్టాంగంబుచేసి
ముకుళితహస్తుఁడై ముందఱనిలువ
ఆకిరీటియు జూచియతినికిట్లనియెం.
"ఎక్కడనుండి నీవేఁగుదెంచితివి
నీనివాసంబెద్ది నీవంశమేది
నీనామధేయంబు నిజముగానేది
వచ్చినపనియేమి వరుసతోఁబూస
గ్రుచ్చినట్లింతయుఁగొంకక చెప్పుమ"
అనవుడు గంధర్వుఁడనియె "నోపార్థ!

వినుమొఱఁగింతు నావృత్తాంతమెల్ల
మయనిర్మితాకార మణిపురాధిపుఁడ
గయనామధేయుండ గంధర్వ విభుఁడ
నరనాథకుంజర! నాప్రాణభీతి
శరణార్థినై యిటుఁజను దెంచినాఁడఁ
జయ్యనన భయ హస్తంబిచ్చినన్ను
నెయ్యంబుతోఁ గాఁచి నేఁడు రక్షింపు
మున్న తెఱంగెల్ల నొయ్యన వెనుక
విన్నవించెదఁగాని విశదంబుగాను"
నావుడు గయునితో నరుఁడొప్పఁబలికె
"నీవేల వెఱచెదు నీభీతి విడువు
చతురంగవాహినీ సహితులై భూమి
పతులైన రానిమ్ము పట్టియొప్పింప
గరుడకిన్నర యక్షగంధర్వ ఖచర
వరులైన రానిమ్ము వదలియొప్పింప
హరిహరబ్రహ్మాదులైన రానిమ్ము
బిరుదంబు దిగనాడి బెదరియొప్పింప
శరణని వచ్చిన శత్రువునైన
పరులకొప్పింప నీపఁతంబునాది
చెక్కున పడినిన్ను విడిచితినేని
తక్కక ధర్మజు తమ్ముఁడగాను
తొడరియంతయు సముద్రముడుగొన్న భూమి

నిడినపు నేయెంత నిరవరుంపు
ఇంకక నిను బట్టికొనిపోఁగలఁడు
శకింపకుండుము చక్కనడాసి
రమ్మని గంధర్వ రాజుచేపట్టి
సమ్మతి నభయహస్తం బిచ్చిపలికె
నెవ్వరివలన నేఁడీప్రాణభీతి
నివ్వసుంధరనీకు నేటికిఁగలిగె
చెప్పుమాయనవుడు చిఱునవ్వునవ్వి
తప్పిపెట్టక చెప్పఁగడగె నాగయుఁడుఁ
ఈగతి నెఱిఁగింతు నిపుడువేఁకొక్క
బాగునకాకతాళ న్యాయమునను
హారికినేనపరాధి నైననురోష
భరమునననుఁజంపఁబ్రతిన సేయుటయు
బిమ్మిడిగొని ప్రాణభీతినయ్యాజని
సమ్ముఖంబునకేగి శరణువేఁడుటయు
జతురాననుండును శౌరిప్రతిజ్ఞ
నదిని విచారించి మాకసాధ్యంబు
బడకమృత్యుంజయునిపాలికేఁగి
వేఁడుఁడొమ్మనినన్ను వీడుకొల్పుటయు
కైలాసమునకేఁగి కాలకంధరుని
పాటనంతయు విన్నపము జేసికొనిన
ఫాలలోచనుఁడునా ప్రాణంబుగావ

బాలక యాగఱకి జరిపిపుచ్చినను
సరసీ రుహాసన చంద్ర శేఖరుల
సురస మూహాంబుల చోటు చాలించి
చేరదిక్కెఱుంగక చింతించువేళ
నారదుం డేతెంచి నన్నువీక్షించి
అత్యుత్తముండు శరణాగత రక్షకుండు
సత్యసంధుండు సవ్యసాచియే జగతి
అనుచు నీకండువ యతండు చెప్పుటయు
ఘనమైన వేడ్కతోం గదలి వచ్చితిని
చిన్నదొక్కటియును వివరింపం దెలియ
గన్నదొక్కటియును గాకుండ నన్ను
గాచి రక్షించితి గానలోకముల
నాచంద్ర తారార్క మయ్యెనీకీర్తి"
అనుటయు నప్పాండవాగ్రజు నడకు
ఘనుండు కిరీటియుం గనుంగొనిపోయి
అకలంక భక్తి సాష్టాంగంబుచేసి
మొగిసిన కేలుదమ్ముల తోడ నిలువ
శతమఖాత్మజుంజూచి శమనతనూజుం
డితండెవ్వం డేర్పడ నెఱింగింపు మనిన
గాండీవి ధర్మజుం గనుంగొని పలికె
"దండితారాతి యీతండు గయాహ్వాయుండు
గంధర్వ విభుండులోక ప్రసిద్ధుండు

బంధుమైశ్వర్య సంపన్నుండు గయుండు
తనప్రాణ భయమునఁ దగిలినాకడకుఁ
జనుదెంచి యుభయ హస్తంబు వేడుటయుఁ
గరుణదలిర్పనేఁ గాచితిననిన
హరిచంపఁ దలచినాడని చెప్పిదివ
ఆమాటవిని భయార్తుండ నేనగుచు
యేమాటనాడక యేనున్నవాడ"
నావుడు నాధర్మనందనుఁడనియెఁ
దాఁపిచారించి సుత్రామ పుత్రునకుఁ
దానెదిక్కని వచ్చి దైన్యంబునొంది
వానిఁ బొమ్మననెట్లు వచ్చునోరాడి
చెలఁగి భయాతురుఁ జేపట్టి విడువ
దలఁచుట క్షత్రియ ధర్మంబుగాదు
గెంటకయార్తుఁ జేపట్టెడునంత
కంటెను పుణ్యంబుగలదె లోకములఁ
దల్లియు దండ్రియు దైవంబు గురుఁడు
నెల్లెడ కృష్ణుఁడే యిటఁజూడ మనకు
వెన్నునకెగ్గు గావించినవాని
నెన్నక చేపట్టు టిదియెద్రోహంబు
దైవకృతంబిది తప్పింపరాదు
నీవేమి సేయుదు నీకువశంబె

కావలసినపని గాకపోరాదు
ఏవిధంబుననైన నేయనవచ్చు
నావుడు ధర్మనందనుని వీక్షించి
ఆవాయు నందనుం డప్పుడిట్లనియె
తొడిబడం గార్యంబు తోసుతం జేసి
చిడిముడి పడియేమి సేయంగవచ్చు
నతండేమి నేనేమి యనకమురారి
యితనితోం బోరాడ నెంచెనయేని
యెప్పటికైన యట్లయ్యెడుంగాక
యిప్పుడు గయుగాచు టిదియు ధర్మంబు
అనుచు భీముండుపలుక నప్పుడేవురును
గనుంగొని కడంకతో గయుం గాచిరంత.

== { గయు నొప్పింపుమని కృష్ణుడు పాండవులకుం జెప్పిపంపుట. } —

వనజాక్షుం డంతనావనజాకరమున
నినునకు నర్ఘ్యంబు లిచ్చిచాలించి
యాంతరజ్ఞానంబు నందువీక్షించి
కౌంతేయులొద్దనా గయుండుండు టెఱింగి
చెనసిన గయుండునా చేతికివచ్చె
ననియంత రంగంబు నందుమోదించి
సకల కలావంతు సంతతస్వాంతు

సకలంక గుణవంతు నావేగవంతు
రావించి పలికె గౌరవమున నపుడు
వావిరిగా ద్వైతవనమున కేఁగి
ధర్మనందనున కాతని తమ్ములకును
ధర్మదేవతబోలి తనరు ద్రౌపదికి
ధౌమ్యాదులకును సంతతకుశలంబు
సౌమ్యభావమున విచారించిపిదప
నాదుప్రతిజ్ఞ చందంబు ప్రార్థనకు
నాదరమ్మునఁ జెప్పియాగయుఁ దెమ్మ
అనివీడు కొలిపిన నాతఁడుధర్మ
తనయుబాలికి నేఁగి తగ మ్రొక్కి పలికె
ద్వారకనుండి మాధవుఁడు మీక్షేమ
మారసిరమ్మన్న నరుగు దెంచితిని
మీకందఱకుక్షేమమే నేఁటి తుదకు
నాకెఱిగింపు మోనరనాథ యనిన
సుచరిత్ర యాధర్మ సూతియాతనికి
సుచితోపచారంబు లొకకొన్ని సలిపి
హరిక్షేమ మందందయడిగి బాంధవుల
పరిణామమెల్ల నేర్పడునట్లు దెలిసి
యంతయుసంతుష్ట హృదయుఁడై వేగ
వంతునకును సత్యవంతు డిట్లనియె.

ఆపదలెల్లఁ జయ్యనఁ దొలఁగించి
యోపటునను శుభములిచ్చి రక్షించు
కరుణమా మీదను గలుగునన్నాళ్లు
పరిణామ మేకాక పరగునె [తలఁప]
అని విన్నపము సేయు నంబుజాక్షునకు
ననినఁ బార్థునిఁజూచి యితఁడిట్లు పలికె

--: అర్జునుఁడు గయుని పట్టింప నిరాకరించుట: --

హెచ్చియయాటక శౌరికెగ్గొనరించి
వచ్చియిపుడుమంచి వాఁడునఁబోలి
గయుఁడనువాఁడు నిక్కడ నున్నవాఁడు
రయమున నతనిద్వారకకు [బుత్తెమ్ము]
అనుటయుఁ బరికించియా వేగవంతుఁ
గనుఁగొని నరుఁడంత గ్రమ్మఱబలికె
అరుదెంచి ప్రాణభయంబున గయుఁడు
శరణంబుఁ జొచ్చినఁ జక్కఁగాచితిని
శరణాగతుల వధూజనుల బాలకులఁ
దొరకొని హింసించు దోషకారులకు
నిలను బ్రాయశ్చిత్తమే పుట్టదనుచు
బలికెడు శ్రుతివాక్య పద్ధతివినవె
కావున దయమాలి గయుబట్టి గొంటియ
గానిచ్చుటే పాతకంబు పొమ్మనిన

వేగవంతుడు కడు వేగమే తెంచి
యాగతి చెప్పిన నా ముకుందుండు
నురుగతి బొడసూపు సుగ్రీవమున
సరసాయ మానసేత్రాంచలుఁ డగుచు
మానఁ డెన్నఁడు తనమందె మేలములు
కానఁడు కన్నుల గర్వంబు వొట్టి
మనమున నిదె మారుమలయు చున్నాఁడు
గోవగోని పులిమీదఁ గోలచాచెడిని
నెమరుఁ దన్నెఱుగఁడు నిదె నాకుఁడనకు
మదిఁ దలంచిన హాస్తిమశ కాంతరంబు
అరయఁ బర్వతపర మాణువులట్లు
బిరుదు సంధించెడు పెద్దఱికమని

—: శ్రీకృష్ణుఁడు అక్రూరుని నర్జునదగ్గఱకు పంపుట :—.

నక్రూరుఁడైనట్టి యక్రూరుఁ బిలిచి
సక్రోధచిత్తుఁడై శౌరి యిట్లనియె
దగనను నెఱుఁగు దాతని నెఱుంగుమను
తగనైన కార్యపద్ధతి యెఱుంగుమను
పొమ్ము ఫల్గును వెఱ్ఱిబుద్ధులు మాన్పి
తెమ్ము గంధర్వునే తెఱఁగున నైన
అనిన మాధవునాజ్ఞ నౌఁదలంబూని
చనియతఁడా సవ్యసాచి కిట్లనియె

॥ వినవయ్య రుక్మిణీ విభుఁడునీ కడకుఁ
బనిచిన వచ్చితిఁ బాండుకుమార
జలజాక్షుతోడని జగడమేమిటికి
బలవద్విరోధంబు భావ్యంబుగాదు
నలినిక్షిరోద కన్యాయమై యుండ
నలవదే: కైటభవైరియు నీవు
కాచుకొన్నాఁడ వెక్కడ గోత్రకలహ
మాచరింపంగ నేమున వచ్చునిన్ను
ఏవారికెవ్వార లెక్కుడిగ యుండు
ఎవ్వారికెవ్వారిఁ కెక్కుడిగయుండు
నివేల పెనఁగెదు నీతిఁబోవిడిచి
చెలఁగి వెన్నుఁడు నీకుఁ జేసినమేలు
తెలఁపక మాటాడ ధర్మంబుగాదు
దైవంబు గురుఁడు బాంధవుఁడు మిత్రుండు
గోవిందుఁడతని మార్కొనఁ దగునయ్య
నిగ్రహానుగ్రహ నిపుణుండు శౌరి
ఆగ్రహింపక మున్నె యనుష్రము గయని
అనినను వినియప్పుడా పాండురాజ
తనయుఁడు మెల్లనా తనికి నిట్లనియె
ఆవల్ల ప్రాణభయాతురుఁడగుచు

నీవెదిక్కని వచ్చినిలిచినవాని
భూపాలవర్యులు పుడమిని ద్రోల్తి
చేపట్టి విడిచిరే చెప్పుమానీవు
వినిప్రాణభయమున వెనుకజొచ్చినను
గనికరంబున శిబిగావఁడేఖగము
ఆవిభీషణు శరణాగతుముఖ్యు
కావఁడే చేపట్టికరుణ రాఘవుఁడు
పరికించి భూపతి పట్టినప్రతిన
అరయ శిలాక్షరమైయుండవలదె
అటుగాన భూపతు లవనిలోఁగీర్తి
అక్కటనీవును నట్లుకాదన్న
యెక్కడబట్టి నీకెఱుఁగఁజెప్పుదును
వడిఁదలసైఁదల వచ్చిననైన
విడువను గంధర్వ విభుని బొమ్మనిన
గనకాంబరుని సమ్ముఖంబునమగుడీ
అనువొంద శార్ఙ్గితోన క్రూరుఁడనిమె
తివిరిమాయానతి తెజుఁగుఁజెప్పుటయు
భువనైకవీరుఁడాపురుహూతసుతుఁడు
జాగులు పచరించి సాకులుకొన్ని
యాగయునీసని యతఁడాడెననిన
జలజాక్షుఁడధిక రోష స్వాంతుఁడగుచు

బిలిచిసుభద్రరప్పించియిట్లనియె
సివేగిక్రీడెకి నేర్చిన యట్లు
వేవేల బుద్ధులు వివరించిచెప్పి
తేకువ గయునిబుత్తైమ్మను మట్లు
కాకున్నమధు బిందు కలహావహానను

— { కృష్ణుడుసుభద్రతో అర్జునునికి సందేశమంపుట } —

అనిపిడు కొలిపిన నాసుభద్రయును
మనమునభయము సంభ్రమములునిగుడ
నిరుపమ మాణిక్యనిర్మల ప్రభల
బరగెడు బంగారు పల్లకియెక్కి
కమ్మవిల్తునిముల్కికైవడినలరు
కొమ్మలు పెక్కండ్రు గొలిచి యేతేర
వాసవాత్మజుడున్న వనమున కేగి
భాసురంబైనట్టిపల్లకిడిగ్గి
పైపాంచలోద్భవ పవమాన చలిత
పాటలవకుళాది పానప్రసవ
సందోహ నిర్గత చారుమరంద
బిందుపరంపర పృథ్విపై దొరుగ
పాదపపాదతలమున మిక్కుటంబగుచు

నొదవిన కెంజాయ లొక్క విధాన
నెట్టననూత్న మాణిక్యజాలముల
కట్టినవెలకట్టు కడలదీపింప
ఉన్నత కుచకుంభ యుగళభారమున
జన్నువనెన్నడు మసియాడుచుండ
తెలివితాటంక మూక్తికముల రుచులు
కలికిచూపు గముల రెట్టింప
వారక వెనువెంట వచ్చుకామాంధ
కారంబుగతి కొప్పుకడు నొప్పుమిగుల
రతివల్లభుని శిరోరత్న మోయనఁగ
అతులిత సమ్మోహ నాస్త్రమోయనఁగ
జగతి శృంగార రసంబెల్ల నజుఁడు
చిగురాకుఁబోఁడిగాఁ జేసెనోయనఁగ
చిత్తంబు రంజిల్లఁ జెలువంబుదాను
మొత్తమై నరుని సమ్ముఖమునకేఁగి
జగతిసాగిలి మ్రొక్కి శతమన్యుసుతుని
మొగమువీక్షించి సమ్మోదంబుతోడ
భద్రలక్షణములఁ బరఁగినయట్టి
భద్రేభయాన సుభద్రయిట్లనియె
॥గయుఁడనుపేరిటి గంధర్వునాతని

నయమేదివినుమ రుక్మాంగదనరేంద్ర
నీవేగి తగనాతనికి బుద్ధిసెప్పి
దేవేశ గంధర్వ విభుని నిర్భాగ్యుని
ఆనికృష్టుం జంపిన సహాయుం జేయుచితిని
వినవయ్య నామాట వివరించి తెలిపెద
ప్రాణపదంబైన పద్మాక్షునిడిచి
ప్రాణేశ! గయుని జేపట్టినపుడు త
బెదరిమీదెఱుంగక శరణోప విడిచి
నవరబట్టిన నెట్టి పదునయ్యొ హాహా
ఎందునుం బెరటి చెట్టైన్వారికైన
మందుగాదనుమాట మఱి నిజంబయ్యె
ఎన్నడు నెచ్చోట నేపనివల్ల
నిన్ను నేమఱుందు కంటికి రెప్ప పగిది
చుట్టుకొంబెట్టుం జూడంగ నిడిచి
పట్టిపాలార్చెదు ప్రతిసారెకును
కటకటా! మనకేమి గతియు కృష్ణుండు
ఎటువలె వచ్చె నేండిటు బుద్ధినీకు
నావిధి వృష్ణుతో వైరంబు మేలె
నీవు మున్నెఱుంగని నీతులు గలవె?
అతని చక్రంబున హతులైన దైత్య
పతిసమూహములం దప్పక కనుంగొనదె

క్షత్రిచలంబు నీకేల గర్వంబు
కట్టిపెట్టుము వేగ గయుని బుత్తెమ్ము’’
అనిన గాండీవి యిట్లనె నోసుబల!
“వినుము చెప్పెద నీకు విశదంబుగాఁగ
కలితమహాస్త్రంబు గలుగువాఁడనియు
లలిజన్మ పోషణ లయకర్త యనియు
మనల రక్షించు నేమంబు వాఁడనియు
కినిసినం జక్రిని గెలువరాదనియు
నెఱిఁగిన నాఁడనా భీభయాతురుని
నూరక యొప్పించు టుచితంబుగాదు
పౌరుషంబెసఁగ నిర్భయ వృత్తి నదిరి
వైరిచేఁ దచ్చిన వారికినిజము
అశ్వమేధఫలంబు లడుగడుగునకు
విశ్వంభరాస్థలి వేగఁ జెకలుగు
హరిమాత్రయే కాదు హరిమధ్యనాకు
హరిణాక్షి మీద నెన్నైనను లెన్న
విరసంబుగానిమ్ము వేయు భంగులను
శరణార్థియగు వానిఁ జంపఁగనీను
చాలుఁ జెప్పకుఁ జత్తునరిపోదుగాని
వాలాయముగనీను వైకుంఠునాన”
అనివీడు కొలిపిన నా సుభద్రయును

జనుదెంచియిప్పుడు శార్ఙ్గికిట్లనియె
ఇప్పుడు నేఁబోయి యింద్రసూనునకుఁ
జెప్పుడుగతినెల్లఁ జెప్పితిబుద్ధి
ప్రతివచింపక ముష్కరపు ప్రతిజ్ఞమెయి
నితరంబునొల్లక యిప్పుడున్నాఁడు
ఆదికాలంబునాఁడతడెన్ని విధుల
పాదరంబుననిన్ను పాకియున్నాఁడో
తిరమైన యతనికీర్తిప్రతాపంబు
అరసిచూచిననీవె యాదికారణము
నెరయనాతని కీర్తి నీకీర్తియంతే?
అతని బాహుబలంబు నతనిచలంబు
అతనిసత్యంబు నీవటమెఱుంగుదువు
చక్కనా తవిరణస్థలి నిల్చెనేని
శక్రుండు మొఘులఁబిలుకుమార్చెడిని
కోపంబుచాలించి గురుకృపామహిమ
దీపింపనిమ్మటఁదికి మాటనిలుపు
పూనికనీకింత బుద్ధులు చెప్పంగ
నేనెంతదాననో యిభరాజ వదన
అనిన నుద్ధతి దానవాంతకుఁడనియె
వినుమునే నీకుగా వెఱచెదఁగాని
వంతమంతయుఁ బటాపంచగావించి

యింతకు తలద్రుంతునీ చక్రధార
ఇలబడబాగ్నికిఁ హిమకణం బెంత
తెలియ దావాగ్నికిఁ దృణగణం బెంత
యేగనువాఁడు నాయెదుట ప్రతిజ్ఞ
నేమాడ్కి చెల్లునో సింతటిమీఁద
నే నెఱింగెద నాతఁడెఱుగడుఁగాని
ప్రాణిచింతింపక పోమ్మని యనిన
అప్పుడు సాత్యకిహరికి నిట్లనెఁ
నప్పాండవులకంటె నక్కడమనకు
గలరె యచ్చోట దగ్గఱిన చుట్టములు
తెలియవారలలోన దేవేంద్రసుతుఁడు
నీవు మిక్కిలిగ మన్నించి సత్కృపను
కావింతు చెప్పెడు కడఁగిహితంబు
అటుగాక మనమేనయత్తకుఁ బుట్టె
బుసుభద్రికుఁ బతియేమనవచ్చు
నే తెఱుంగుదునైన నిప్పుడునీకు
నాతనిమీఁద శౌర్యము చూపదగవె
చండత రోద్దండ శార్ఙ్గకోదండ
పాండిత్య జితపురభంజనుఁబార్థు
సీవెఱుంగవె నీకునేఁజెప్పవలెనె
కావున నతనితోఁ గలహంబు మేలె?

జగత్రిజనంబులు సరిచంపరాని
పగఁదెంప రావనుపలుకులు వినవె
అనినసాత్యకి మాటలంగీకరించి
వినిపత్కానయ్యుడు వీరశేఖరుఁడు
కుంతీమహాదేవి కూరిమిపట్టి
యింతటివాడని యేనెఱుంగుదును
యెట్టుమానెడివాఁడనే జలపట్టి
పట్టిన యీపట్టుపట్టున నేఁడు
వాలాయము గ ద్వైతవనమున కేఁగి
ఆలంబులోఁగ్రీడి నాలంబుచేసి
కడిమికొట్టింప నాగంధర్వ విభుని
విడు పించుకొనికడు వేగరావలయు
మదినొండు తలఁపకమన సేనలెల్ల
కదన సన్నద్ధంబు గా వించుమనిన
చెదరక సాత్యకిసేన కొక్కింత
కదన సద్ధంబు గావించెనంత
అస్తోకతర వైభ వాస్పదంబైన
హాస్తినాపురములో మాన్యాత్ముఁడగుచు
అలకృపద్రోణ భీష్మాదులతోడ
బలసిదుర్యోధన ప్రముఖులు గొలువ

కాలంబున్నధృతరాష్ట్రుని యుబ్బులోపలికి
వలంతిరుగుచియు తపసుల కేలంబూని
యరుణాజిటా భారమందమై మోయు
శరణంబనుమతి సుచ్ఛాయ శోభిల్ల
మహిమ నారాయణ మంత్రరాజంబు
మహతి మ్రోయంగ దివ్యమౌని వచ్చినను
ఆసనార్ఘ్యాదులు సలరంజేయుటయు
నాసంయమీంద్రుండిట్లనియె నాతనికి
ఓ రాజ నీకుంగలరే కుమారకులు
దారుణాటోప ప్రతాప సంయుతులు
ఈద్రోణుడీ భీష్ముండీకృపాచార్యు-
డీద్రోణతనయుండు నెచ్చోటంగలరు
వినుకౌరవేంద్రుని విభవంబునెంచు
కనుంగొన నాకన్నుంగవ చల్లనయ్యె
పాండుపుత్రులపాటు బొట్లకుందోడు
పుండరీకాక్షుడెప్పుడు కలహించె
కొలందికిమీరిన గోర్చుట్టుమీంద
అలమిరోకటి పోటులైన యట్లయ్యె
ప్రకటించిమీరలా పాండుపుత్రులకు
ననటయిప్పుడు సహాయంబుగా వలయు

పౌనరనాపదలుకా పురముండవెపుడు
అనిచెప్పిదీవించి యామావిచనిన
నొక్కింతచింతించి యుర్వీతలేశుఁ
డొక్కటభీష్మాది యోధులకనియె
దివిజ సంయమిమాట తెఱఁ గొప్పమీరు
వివరించివింటిరే విస్మయం బిపుడు
తలపోయదేవకీ తనయునితోడఁ
గలహాంబుక్రీడికిఁ గలుగుటయెట్లు
వినఁగూడ దీమాట వేయుఁ జెప్పినను
వనజాక్షుతోఁ బగవడయునె నరుఁడు
రారమ్మనక యనురాగమ్ముతోడ
వారికిఁదోడుపోవచ్చునె చెప్పుడ
అనుటయుభీష్మాదు లాధృతరాష్ట్రి
మనుజాధవునకు సమ్మదంబుగాననిరి
చూడనేపట్టున సురలోకమౌని
యాడెడువాఁడుగాఁడ నృతవాక్యముల
విదినిజంబనివిశ్చ యింపఁగవచ్చుఁ
దుదిగల్లయనిమాకుఁ దోఁచదేమియును
నేవేళనేమానొ యెట్లని తెలియ
గావచ్చుఁదడబాటు గలుఁగుఁయురు దె?

ప్రానికదీపింపఁ బోయియాచిత్ర
సేనునకవిలోనఁ జిక్కినవేళ
రారాజువిడిపించె రారాజతిలక
వారికిమనమీద వైరంబుగలదె?
ప్రతిపక్షులనక యీ పట్టునమనము
అతిరయంబునసహాయంబుగావలయు
ననుటయుఁ దోడుపొమ్మని నియమించె
ననుఁగునందనుల భీష్మాదులనతఁడు
ఆసయంబున నాసుయోధనుఁడు
మీసంబులెగఁదీసి మేమనిక్కించి
గత్తికూఁకుకొని నేఁడుకొంతేయులకును
హితమొనర్చెడినట్టులె తెఁగిమురారి
మునిమిన ధర్మజాదుల నెల్లఁబిదప
ననిలోనసమయింతునని లోనఁదలఁచి
తనరాక ధర్మనందనునకు దెలుప
చుట్టుగుబ్బలిదరుల్ పారిద్రగక్కదల
బెట్టుగ్రమోయఁబ్రయాణ భేరివేయించె
బంధుర సింధుర పటుభటానీక
గంధర్వరథసముత్కరములు గొలువ
నిట్టలంబుగఁదేరులెక్కి యొక్కింత
దట్టమైనూర్వురు తమ్ములు గొలువ

నలువఙ్గలించి మహాయోధవరులు
కెలన భీష్మద్రోణకృప ముఖ్యులరుగ
ముందఱనందంద మొనకట్టినడచు
వందిమాగధులు కైవారంబు సేయ
నానాహవముఱజ ఢక్కాదివాదములు
కాహళరవముశంఖములును జెలఁగ
కమనీయకింకిణీ ఘంటికాలోల
విమలరత్నప్రభా విలసితచక్ర
ఘనసతువరభా సురజవనాశ్వ
సకలాస్త్రసంయుత స్యందనంబెక్కి
ప్రతిలేఁపూరాంద్రి పైనొప్పుపద్మ
హితుఁడనుబోలె నాగేంద్రకేతనుఁడు
గర్వితరిపుపద్మ ఘట్టనోద్ధూత
సర్వంసహారేణు సంఛన్నభాను
మండలాఖిలది శాఖండ లుండగుచు
భండనోద్యుక్తుఁడై బలిమినేఁగుటయు
తమ్ములుదానును ధర్మతనూజుఁ
డిమ్ములనతనికి నెదురుగానేఁగి
రంతదుర్యోధనుండ నుజులుదాను
కుంతికుమారు గన్గొని మొక్కనతండు
తక్కినపాండు నందనులు కౌరవులు

నొక్కఁటిగాఁ బిలిచి ఉచితకృత్యములు
చక్కఁగ కూర్చుండి తదనంతరంబ
అక్కడ ద్రోణ భీష్మాదులతోడ
చెప్పఁదొణఁగెనాశమన సుతుండు
చిప్పిలి తేనియ జిందనీకీర్తి
గయిఁదనుచేరిటి గంధర్వుఁడొకఁడు
నయమున నను శరణన్న గాచితిని
వసుమతీవిభునకు వరుసక్రీడికిని
వెనమహారణము ప్రాప్తించెను నేఁడు
అటుగానమీరును నరుగుదెంచితిరి
అనుటయు ద్రోణభీష్మాది యోధులు
మనమున సంతోషమగ్నులై రంత
సోదరి భూసురులకు భూరిసత్కరించి
వదలక వారి దీవనలు గైకొనుచు
కమలభవాండంబు గగ్గోలుపడఁగ
తముకసేయించి రత్తఱిని, నిండార
అంతనా కృష్ణుండు నాహవంబునకు
సంతోష చిత్తుఁడై చయ్యన వెడలి
ప్రతివీర సంఘాతభయద ప్రచండ
చతురంగ వాహినీ సంయుతుండగుచు

భీమావహంబున బిరుదులైనట్టి
రామసాత్యకి ముఖ్యరథికులు నడువ
ప్రద్యుమ్న పుష్కర ప్రముఖనందనులు
సుద్యుమ్నరథములు చూపట్టి నడువ
అవిరళ నిజవిజయాంకమాలికలు
కవళించి కడలబారకులుగ్గడింప
ఉరుసైన్యపదఘట్టనోద్ధూతబహుళ
ధరణీపరాగంబు తపనుని బొదువ
కణఁగె లోకంబెల్లఁగ నిస్సాన
ధణధణంకారమెంతయుఁ బెట్టుమొరయ
హరిహేషరవము వీరాలాపనములు
నిరుపమరథనేమి నిర్ఘోషణములు
కరిఘటాజాతఘీంకారనాదములు
వరుసభూతలమెల్ల వణఁకఁ బెల్లడర
గురురత్నకాంతిసంకులమహాచక్ర
వరమయూరిక కుంతవర్మతురంగ
చారుగదాఖడ్గ శంఖశార్ఙ్గాది
భూరిభయంకరాద్భుతరథంబెక్కి
ద్వైతవనాంతరాస్థలమున కేగి
శీతకరార్కులుఁ జీకాకుపడఁ
ధరణివణంక దిక్తటములు వగుల

సరభసంబునం బొంచ జన్యమొత్తుటయు
వినిధర్మసుతాతిమూం వేళనిట్లనియె
అనుజులదుర్యోధ నాదులంజూచి
జన్యంబునకుం బొంచ జన్యధరుండు
సైన్యసమేతుండై చను దెంచినాండు
కదనసన్నద్ధులై గ్రక్కునమీరు
పాదంపుపొదండని భోరునంబనుపం
దేవేంద్రుడిచ్చిన దివ్యకిరీట
మావిజయుండు నేమమ్మునందాల్చి
ధవళఘోటక కపిధ్వజ దేవదత్త
వివిధాయుధానేక విఖ్యాతరథము
జేవధాన్యాదులు దీవింపనెక్కి
నెలకొల్పగయుని దూంశీరమధ్యమున
అప్పుడుద్రౌపది యమరేంద్రసుతుని
తప్పకచూచి యెంతయుంజేరి పలికె
పాలియుద్ధములేక వనజాక్షుసేన
నేలయీవినకిరీటినిండా నివ్వనము
ముంగొంగురత్నంబు ముంగిటిబసిడి
తంగెటిజున్నురాధాభర్త మనకు
నిటువంటిశౌరికి నేలాకొనేండు

కటకటా మనవిరాఁట నగరి బిల్లెఁగినక
ఛాయమాగ్రహగతి సాలనివేళ
పాయనిచుట్టాలు పగవాడుగారె
అడవులలో నాకులలములు నమలి
యిడుముఁబడుచుండఁ జికి నేమికలిగె
గంధర్వవిభున కొక్కఁడుననై పూని
బాంధవ యుతముగాఁ బరిమార్పఁ దగునె
విశ్వంభరుని చిత్తవృత్తిరా నడిచి
శాశ్వతసామ్రాజ్య సౌఖ్యంబులొంది
మనుటయు నీతిధర్మంబగు నాదు
మనములోఁదోఁచిన మార్గమిత్తెఱఁగు
ఘనుఁడవు నీ నెఱుంగని నీతిగలదె?
అనినద్రౌపదితోడ నాకిరీటిపలికె
నుడివడి శరణంబుఁజొచ్చినవాని
విడుచుట యిప్పుడు వీరధర్మంబె?
మొనకట్టికార్యంబు ముట్టినవేళ
మగువనేఁడీకనున్న మాటలేమిటికి
తలఁకెద వేటికి దైత్యారిసేనఁ
బిలుకుమార్చెదనాదు భీషణాస్త్రముల
గప్పినబహు మిహికాపటలంబు

నిప్పించువహ్నాండవ విధముదీపింప
పరమేశదిక్పాల వరదత్తమైన
పరశిలీముఖములు వనజాక్షివాకు
గలుగుటయెఱుంగవే కదనరంగమున
నలంతులంబోదునే యనిపల్కినపుడు
పొలంతుకనప్పుడు పొమ్మనియనిచె
తెలివితోనప్పుడు దేవేంద్రసుతుండు
ఘనరథారూఢుండై కనుపట్టిధర్మ
తనయసమీర నందనులనాకవల
నెయ్యంబుతోంగూడి నెఱుచిత్తమున
కయ్యంబువేడుక కడునగ్గలించి
తెలివిబ్రహ్మాదులు దివినుండిచూడ
జలిసిదుర్యోధన ప్రముఖులుదాను
భూరిభేరీరవంబులు పెల్లుమ్రోయ
వారిధుల్గలంగ పర్వతములూటాడ
ధారుణీవణంకదిక్తటములు వగుల
దారుణంబగుదేవ దత్తమొత్తుటయు
బీరంబులాడుచుం బెడబొబ్బలిడుచు
పారెకునట్టహాసములుచేయుచును
అందందనార్పుచు నయ్యిరువాగు

సందులఁబోరు నుద్ధతికాలుబలము
పాదిగట్టుకొని రథంబులు రథంబులఁను
వదలనికడిమి నశ్వములు నశ్వములు
వారణంబులు నటవారణంబులును
దారుణద్వంద్వయుద్ధము సేయుతఱిని
గోరిరాహుతుల నూర్కొను వీరభటులు
వారణఘటలపై వచ్చు రాహుతులు
ఘోరునరథికులఁబొదువు మావుతులు
చేరిమావుతులలోఁ జెనకు యోధులును
బలిమికుఠారముల్ పరికించువారు
కలయఁబలువురు నొక్కని ద్రుంచువారు
మూకలు మూకలై మొనకట్టువారు
ఏకాంగవీరులై యొనకట్టువారు
మొనసివిరోధుల ముదలించువారు
వెనుకైన విమతుల విదళించువారు
నిలిచినిపక్షుల నిర్జించువారు
బలిమివంతములచే భర్జించువారు
పదరియారాతులపై వచ్చువారు
గొదకొని శత్రులగుదిగ్రుచ్చువారు
అయ్యెడరాజరాజ ధికరోషమున
కయ్యంబు శౌరితోఁగావింపఁదలఁచి

ద్రోణభీష్మాదులతో వచ్చికదిసి
బాణాసనంబులేర్పక నెక్కుపెట్టి
గురుతరభీకరగుణ నినాదములు
మొరయించి వాఁడియమ్ముల హరినేయ
కంజలోచనుఁడు శార్ఙ్గంబెక్కుపెట్టి
శింజినిమ్రోయించి శితసాయకముల
అందందదుర్యోధ నాదులనెల్ల
చిందరవందర జేసినొప్పించె
భీష్ముఁడంతటయుర భేదనుమీఁద
భీష్మసాయకములు పెల్లుగానేసె
ద్రోణసుతుండును ద్రోణుఁడునతుల
బాణావలులు శౌరిపై నేసిరుదరి
కృపుఁడును జేరినిష్కృపణుఁడైకేణి
విపులాంబకము వేసెవిష్ణునిమీఁద
కర్ణుఁడుభయద మార్గంబులనేత్ర
కర్ణతల్పుని మీఁదఁగడు సూటినేసె
వెండియుఁదక్కిన వీరపుంగవులు
దండినేసిరికృష్ణు దారుణాస్త్రముల
అవిమెల్లనచ్యు తుఁడతులాంబకముల

అవలీలఁ బొడిపొడి గ్రోరాలనేసె
అశ్వత్థామద్రోణ భీష్మాది యోధులను
గుప్పెనొక్కట శౌరి ఘోరబాణముల
కరవాలకుంత ముద్గరభిండివాల
పరశుతోమరగదా పాశత్రిశూల
పరిఘపట్టిస శర ప్రముఖాయుధముల
బోరిఘోరిసారెలు బొదివిరచ్యుతుని
ఆసట్టునశ్త్ర సాయకముల శౌరి
నూరుప్రతండముల తుత్తుమురు గావించి
ఘనతరాస్త్రంబులఁ గౌరవవీర
తనువులు జర్ఝరితములు సేయుటయు
నెత్తుటఁ జొత్తిల్లి నిలిచిరి పువ్వు
గుత్తులతోఁ బూరుగులు పూచినట్లు
కినుకతోఁ డగ్గఱి కృష్ణుఁడవ్వేళ
కనకపుంఖోజ్జ్వల ఘనసాయకముల
బరికించి కౌరవ పతిసహభవుని
అరదంబు సూతుని హయములఁ ద్రుంచె
విరథుఁడై యాతఁడు వేవేగ నొక్క
కరి నెక్కి యుద్ధంబు గావించెనంత
నీలాద్రిశృంగ సన్నిభ కుంభికుంభ

మాలోనహరిగదా హతినగ్గలించి
ఘురరత్న మయమకాత్తి కంబులురాలి
గనుపట్టె నప్పుడు గహ్వారతలము
పరికల సంధ్యారాగ పటలనక్షత్ర
నికరంబుచేనొప్పు నింగిచందమున
ఆసమయంబున నాసుయోధనుడు
భాసురాస్త్రంబూని పట్టియుట్లనియె
క్రోశించ గోపాలకులమూకగాదు
నాపట్టుప్రతిభట స్తోమంబుగాని
నీసగోపికాగీత వినతులుగావు
పసరినహయహేషితంబులుగాని
సరినెక్కు గేలికాచలములుగావు
సరభసమత్త కుంజరములుగాని
పొట్టగాలిరయఘటో మేసదికాదు
దట్టంపురథ సముత్కరములుగాని
మలయబృందావన మార్గంబుగాదు
బలునైనసంగ్రామ పద్ధతిగాని
గోపాలనీకేల ఘోరయుద్ధంబు
భూపాలుడవుగావు పొమ్మనియేసె
యేసినమురవైరి యెంతయునొచ్చి

కనుయోధను నదరంటవీక్షించి
చలరేగి చెలరేగి చెనకెదనీదు
కాలండయుంగవు గుప్పసనిన్ను
డాకించిపట్టిన నుక్కుచచ్చెదవు
కాని విడిచిన గాలింబోయెదవు
చిక్కితక్కడవేవు చిత్రసేయనవు
నెక్కడవిరిగి పోయెదవేల నేడు
అనువేదిలజ్జ బంధాయస్త్రములకి
జనువెంచినాండవు సమరంబు సేయ
నగ్గలుంగవునిన్ను నెదరిపోరాడ
నిగ్గెడినివాకు భీయనిపలికి
అమ్మఘమద్దనుండ డరిశార్ఙ్గమున
సమ్మోహనాస్త్రంబు సంధించియేయ
నన్నరంగమున భుజంగకేతనుడు
సైన్యంబుదాను మూర్ఛాంతుండయ్యె
మననములో నప్పవమానజుండంత
తనతనాభవుఘటోత్కచుం దలంచుటయు

—: ఘటోత్కచుని యుద్ధము :—

బహురాక్షసవీర పరివారుండగుచు
మహికినేతెంచి ధర్మజ ముఖ్యులైన
పాండవేయులకెల్ల ప్రణమిల్లియపుడు

భండనోద్యుక్తుఁడై పనివినిగస్తు
సేనలనంతయుఁ జీకాకుపఱచి
పూనకతసమహా మాయానిరూఢి
గాఢాంధకారంబు కలయఁబర్వించి
సూఢశైలములు పేర్కొనిమీఁదవైచి
నిలచినేనుములట్లనిఁగి గర్జించి
ఫెళఫెళమని మ్రోయపిడుగులతోడ
ఫూనికయరదండ భోరునరాళ్ల
వానలనిప్పుల వానలనంప
వానలపాముల వానలఁదేళ్ల
వానలనెరమంట వానలబిట్టు
కురియింపఁదక్కిన ఘోరరాక్షసులు
ఉరుముగాఁ బెక్కుమాయలు బన్నుటయును
ఘనభకంఠీరవ శార్దూలభల్ల
శరిగండభేరుండ కాసారములును
ఉరుదెంచి నిలిచియ్యాన కసిమసఁగ
హరిసైన్యమ్ములను హరియింపఁదొడఁగె
పక్కెంద్రుదైత్యులు భీకరలీల
నొక్కట బిట్టుమహోద్ధతి మెఱసి
తరలి త్రిశూలాలఁహాస్త్రంబులతోడ

కాఁడిరక్తకచచ్ఛాయ జుంజుర్లతోడ
మిగులనెఱ్ఱనిక్కు వెడిగ్రుడ్లతోడ
మొగకట్టుబొమముడ్ల మోములతోడ
దహనకీలాభీల దంష్ట్రలతోడ
సేహాసహా నిగుడ మాదవరాజుసేన
వడిఁజుట్టుకొని మ్రింగ వచ్చినశౌరి
అడరిన దనమాయ నామాయ నణఁచె
అమల విజ్ఞానోదయప్రభావమున
అఖిలప్రపంచ మోహముబాసినట్లు
అప్పుడు మురవైరి యాదైత్యసేన
గొప్పతూపుల నెలకొలిపిన మఱియు
అసమైన బాణంబు లంతనిమేన
కనుఁగొనియేసె నాగ్రహము రెట్టింప
నలువంక తూపులనిర్జరారాతి
విలునారిఁదెగవేసె విశ్వంభరుండు
క్రుద్ధుండై దోషాచరుఁడు పట్టినట్టి
ఖడ్గమ్ముగాణమ్ము సడలిఁ ద్రుంచె
నెండియునొక మేటివిల్లుచేఁబూని
చండభయంకర జ్యారవంబడర
ఘనశరంబులఁబోసి కంసారికనియె

వనజాసిజలధి చిన్నకసారరాదు
ఉరుపర్వతము క్రిందనుండఁగరాదు
ధరణిక్రిందికి మహోర్ధతి బోవరాదు
మనుజసింహుఁడనని మలయుంగరాదు
చెనసినాపుందటచే సాచరాదు
చనరాదు రాజహింసకు నన్నుమీరి
వనములలోపల వర్తింపరాదు
మఱియుకాళింగునిమర్దింపరాదు
ధరఁబుబుద్ధుండనితలఁపఁగరాదు
తలఁగుతెలంగు యాదవకులాధీశ
జంభమర్దన భుజాస్తంభ విజృంభ
దంభోళి బోలెడు తలఁపనాశరము
చండమహోద్దండ సమవర్తికాల
దండంబుబోలెడు తలఁపనాశరము
బహుభయాంకరమున భవఫాలనేత్ర
దహనంబు బోలెడు తలఁపనాశరము
నీకు నప్పటి ననసితంబుగాదు
చేకొని మసఁగనో సితపద్మనేత్ర
అః శౌరి నేసిన నాయమ్ముబిట్టు
చని మారనాటరో పచ్ఛార్తి నిగుడి

అరుణకటాక్షుండై యాలంబులోన
బరికించి నిశితాస్త్ర పంక్తులనేయ
దారుణాస్త్రముల నాదనుజ సైన్యంబు
ధారుణిమీద నెంతయుం గూలనేసె
మంటలు గ్రక్కెడు మార్గణం బొకటి
వింటసంధించియు వినుమనిపలికె
నాకవాసులయట్లు నన్నుజూచెదవు
నీకింత గర్వంబు నేండేల వచ్చె
పర్వినాతోడనీ వెదుకుట మిగుల
కార్చిచ్చుపైబడం గనిసినయట్లు
నోడువకీమాటలు, నోరికిదగిం
కడిగొనునీలావు గాంచనయ్యెడిని
అనుచు నేయుటయువాం డాశిక్రియు ఖను
ఘనతరవక్షంబు గాడి మూర్ఛిల్లె
కవలుగ్రద్యుమ్న ప్రముఖులునావేళ
తవిలిపోరాడుచోం దాళాంకుం డదరి
యెడసొచ్చి కవలపై నిషుపరంపరలు
వడిగుప్పటయుంజూచి వాయుజుండలిగి
అట్టహాసముచేసి యార్చుచుపేర్చి
ఘట్టించి రేవతీ ధవుమీదం గదిసి

కరికరితోఁ బోరు కైవడిఁ దోఁప
హరిహరితోఁ బోరు నాజాడ మెఱయ
గిరిగిరితోఁ బోరు క్రియ గనుపట్టి
పోరిపోరి యిరువురు బోరిరత్తఱిని
ప్రళయకాలాంతకు భంగినుప్పొంగి
బలువడి భీముండు పటుగదాహతిని
అలమి సూతధ్వజ హయసమేతముగ
చలమున నుగ్గు నూచంబు సేయుటయు
బలభద్రుఁడును గాని భయదోగ్రరథము
నలినలిచేసె నన్యశైలాగ్రమున
ఇరువురు విరథులై యొప్పగ్గలించి
ధరణికి లంఘించి తనువులు పెంచి
తరువులు పెఱికి యుద్ధతిఁ గొంతతడవు
సరిసరి బోరాడి చాలించి పిదప
బలవిసర్జితమహాబలుఁడైన బలుఁడుఁ
అ సువిక్రమశాలి యైన భీముఁడును
జేరి బాహాముష్టి చేకొని పెనఁగి
నారసారకును ముష్టాముష్టితోడ
అన్యోన్యజయకాంక్షులై పోఁబాంచ
జన్యకరుండు మాచ్చరమునవచ్చి

ద్రోణశైలంబునఁ గూలంగనేసె
బాణత్రయంబునఁ బావకిఁగవల
హాలిబలభద్ర సాత్యకి ముఖ్యయోధ
వరులంత విద్యుచ్ఛ వడిఁజుట్టుముట్టి
భ్రుకుటీతటస్ఫూర్తి యాభీలముగాఁగ
సకలాయుధంబులఁ జాల ప్పాటియు
అవికేయుఁడై క్రీడి యంతరామాగ్ర
భపునిపై రణబల ప్రౌఢి నీక్షింప
గాండీవనిర్ముక్త కాండజాలముల
నొండొండ ధరణిపై నొరగునేనుఁగులు
అరవమ్మైపోవు నరదతుండములు
పరవశలైపోవు పటుభటావలులు
అట్టిట్టుపడియెను నశ్వసంఘములు
దట్టమైపాఱు రక్తములుగావించి
అచ్యుతాగ్రజుఁ బదియారు భల్లముల
అచ్యుతనిరువది యతులాశుగముల
సాంబునినైదుని శాతబాణముల
శంబరాంతకునాఱు సాయకంబులను
కాంభోజునెనిమిది కర్కశంబులను
కుంభోదరునినాఱు ఘోరబాణములు

కృతవర్మనరువది పృథుకదంబముల
శ్రుతసోముని రువది సురుచిరాస్త్రముల
ఘనపత్రికంకాష్టకమునఁ బుష్కరుని
అరుణుని తొమ్మిది యతులాంబకముల
అనిరుద్ధు నాలుఁగు నతులాంబకముల
శరముల నేడింట సాత్యకి నొంచి
గాండీవి శింజినీ క్వణనంబు చెలఁగ
దండి సమ్మోహ నాస్త్రంబు బిట్టేయ
నురుగతి శౌరియు నొక్కండు దక్క
హరిసైన్యమంతయు నటమూర్ఛ మునిఁగె.
బరగంగ శార్ఙ్గచా పజ్యారవంబు
మొరయించి దేవకీ ముద్దులపట్టి
కట్టల్కతో కాండకాండసంఘముల
బిట్టేసె నొక్కట భీభత్సుమీద
ఆ శార్ఙ్గ ముక్త బాణాగ్నుల విజయు
డాశుగవృష్టిచే నార్చెఁ జిత్రముగ
శౌరి నిష్ఠుర బాణ చండ సంపాత
దారుణ ఘాటిఁ దలకక వ్రేళ
కల్పాంత జీమూత కరణి నో భుజగ
తల్పుపైఁ గురిసె నాతఁడు శరవృష్టి
గరుడకేతనుఁ డంధకారాస్త్రమేయ

సారదినర్జునుడేయ సూర్యబాణంబు
పుండరీకాక్షుండు భుజగాస్త్రమేయ
గాండీవిదానికి గరుడాస్త్రమేయ
దంతివత్సలుఁడు భూధరబాణమేయ
కుంతీకుమారుఁడు కులిశాస్త్రమేయ
చక్రిధారాధర సాయకంబేయ
శక్రసూనుడు ప్రభంజనశరంబేయ
నరుడుదారుణ వారణంబుబిట్టేసె
పర్వతంబులుపూర్వ పక్షంబుచేసి
ఘనతరకింకిణీ ఘుఁటికానినదా
వినదభయంకర నిష్ఠురశక్తి
వాసుదేవుండు దేవతలుభీతిల్ల
వాసవాత్మజుమీద వైవైచుటయు
సముధగ్రోల్లాసభా స్వన్మూర్తియగుచు
అసురేంద్రనందనుండమ్మహాశక్తి
చండకాండంబునఁ జయ్యన రెండు
ఖండంబులైపోవ గానేసెనదుమ
యదువీరవరుఁడు బ్రహ్మాస్త్రమే యుటయు
బదరికిరీటియు బ్రహ్మాస్త్రమేయ
నారాయణాస్త్రంబు నారిసంధించి

నారాయణుఁడంత నరునకిట్లనియె

ఈశానుఁడిచ్చినాఁ డీదేనికొరకునొ

పాశుపతానేక బహు సాధనములు

విచ్చలవిడిఁగా విఫలచేఁగోరి

తెచ్చినాఁడవు పెక్కు దివ్యబాణములు

నడిసన్నవాఁడవు సమరరంగమున

కడలేని విక్రమక్రమధురీణుఁడవు

నీశౌర్యమహిమయు నీదివ్యబాణ

కౌశలంబును నేఁడు గాననయ్యెడిని

నారాయణాస్త్రంబు నాఁటిలావళికిఁ

బాణుషమర శలభమవుఁ గున్నె

అనుచునర్జునుమీఁద నమ్మహాశరము

వనజాతనేత్రుండు వైచె వైచుటయు

తరణిశిచంద్రుఁ గతి తప్పిచరింప

ధర నావణంక దిగ్దంతులుమ్రొగ్గ

వెఱచి వేల్పులువిను వీధిపైనొరగ

నేఱమంటగములతోనే తేరజూచి

గాఢరోషంబున గాండీవి యపుడు

రూఢిగా బ్రహ్మ శిరోనామకంబు

వరుసతో మంత్రపూర్వకముగా దొడిగె

తరుణేందు ముఖా? చిత్తములోన నిలిపి
ధర్మతనూజ సత్యము నిజంబేని
ధర్మ వర్తనుండనై తనరితినేని
సరిలేని కుంతి భోజమహీశ లేశ
వరతనూభవ పతివ్రత యగునేని
చనుగాక దీనిచే నరినమ్మ హాస్త్ర)
మని ప్రయోగించిన నద్భుతంబెసగ
నుష్ణాంశు కోటి సముజ్జ్వలంబైన
వైష్ణవాస్త్రంబుతో వడిసకిపోయె
ఆ సమయంబున హరియునునంద
హాసంబు దీపింప నజ్జుజూచి
పోలుచునీయస్త్ర నైపుణ్యంబు మేలు
దలచుము నీయిష్ట దైవంబులింక
దివమున కేగిన దివిరిపాతాళ
భువనంబు జూచిన పోరిబుస్తునిన్ను
నీచక్రధారకు నిపుడు ప్రాణములు
ఇచ్చెదో గంధర్వ నిచ్చెదోయనుచు
బ్రళయార్కబింబ ప్రభాపరివేష
ప్రలసిత చక్రంబు వలకేల బూని
ఆలోన విలయకాలానలాభీల

కీలక రాళమై కెరలుచు రౌద్ర
భద్రమై యొప్పెడు పాశుపతంబు
పురుహూత సుతుడును బూనె నావేళ
శ్రీ మహాదేవుడూర్జిత కృపాసాంద్ర
డా మహాత్ములు కలహంబు వారింప
బలుగాలి మేకల పదకంబుతోడ
కలికి ముమ్మూర్తుల కైదువుతోడ
పూలెడు పువ్వన్నె దుప్పటితోడ
కీలలు మొలయు మిక్కిలి కన్నుతోడ
పరువంపు వలపుల భసితంబుతోడ
మురువైన నవ్వుంచ మోముతోడ
చక్కని కెంజాయ జడముడితోడ
తక్కరి వెన్నెల తలపువ్వుతోడ
బాయనిమంచు గుబ్బలి కూతుతోడ
వేయి భంగుల నొప్పు వెలగిబ్బతోడ
ప్రమథవాణీశ దిక్పాలుర తోడ
నమరులతోడ ప్రత్యక్షమై శివుడు
నరమురారాతుల నడుమ దానిలిచి
సరసిజాక్షుని ముఖాబ్జము చూచి పలికె
ఓహో! హరే! కోపముపసంహరింపు

సాహసంబేల విశ్వంభర నీకు
నలుగంగఁజెల్లునే యర్జుని మీద
దెలియ నాద్యుఁడవౌదు దీపింప నిపుడు
నీవాది మూర్తివి నీ విశ్వమెల్ల
పుట్టింప రక్షింప బోడవఁగింపఁ
బట్టిన యాపరమ బ్రహ్మంబు నీవ
అరయఁగ నీదు మహత్త్వంబు దెలియ
నెరయ నెవ్వారలు నఖిలలోకముల
ధరణి భారముమాన్ప తలపునమీర
లిరువురుపుట్టి నారీ జగంబులను
నీవన నేనన నేదిభేదంబు
భావించి తెలియునీ భావంబులోన
నాకును నీకును నరుఁడొక్కరూపు
గాకున్న శౌర్యంబు గలదె యీతనికి
అనఘుఁడర్జునుని సత్యప్రతిజ్ఞలకు
మనము మెచ్చకయున్న మఱిధర్మమేది
అని ధనంజయుని సత్యాదరంబెసఁగ
దనుఁజేరఁబిలిచినఁ దడయకవచ్చి
ఘనభక్తి నిండారఁగా ప్రణమిల్లి
కనులార దిలకించి కడకనుతించె
జమ్మూశైల జాధీశ! జయపరమేశ!

జయ హేమనగచాప! జయదివ్యరూప!
జయతారనగవాస! జయకృత్తివాస!
జయదివ్యచారిత్ర! జయఫాలనేత్ర!
జయభోగికేయూర! జయనిర్వికార!
జయయోగి సంస్తుత్య! జయసత్యనిత్య!
జయసంతతోత్సాహ! జయవృషవాహ!
జయచంద్రికావర్ణ! జయకృపాపూర్ణ!!
అని వినుతించిన నభవుఁ డర్జునుని।
దనకృపాదృష్టిచేఁ దనరినవేడ్క।
గనుఁగొని పలికెనో కౌంతేయ యిపుడు।
నీరజనేత్రింపు నేము మెచ్చితిమి।
వరము లెయ్యవి నీకువలసినవిపుడు।
కోరుము నీవన్నఁ గుంతినందనుఁడు।
హరిహయప్రముఖాష్ట హరిదిశాదత్త।
శరజాలనిబిడ నిషంగమధ్యమునఁ।
గదలకయున్నట్టి గయు వెడలించి।
మదిలోనభయము గంపముపోవనపుడు।
వేదాంతవేద్యులౌ విష్ణుశంకరుల।
పాదపద్మములకుఁ బ్రణుతిసేయించి।

యోగయుఁ గాచుటే యిదివరంబనిన।
నాగజవరదుండు నభవుపంపునను।
కలశాంబునిధి కన్యకామృదుగండ।
ఫలకపయోధరపాళికాయుగళ।
మకరికాపత్ర నిర్మాణచాతుర్య।
సుకుమారహస్తంబు సూటిగాఁజూచి।
వాసవానోకహ వరపుష్పనికర।
వాసనవాసితోజ్జ్వలమైనయట్టి।
గంధర్వుశిరముపై గ్రక్కుననునిచి।
గంధర్వనిన్ను నేఁగాచితినమ్ము।
మున్నిలోకంబులయందుఁ దేజమున।
మున్నిఁటియట్లు యిమ్ములసంచరించు।
నాకొక్కచందంబు నరుఁడునునీవు।
ఎక్కుడభయము నీకెన్నఁడులేదు।
అనె, నభంబునవాన యందందగురిసె।
అనిమిష దుందుభులంతంతమొరసె।
అప్పుడు కొనియాడిరఖిలదేవతలు।
తప్పక పార్థుసత్యవ్రతమహిమ।
అంతట పరమేశుఁడర్జునుఁజూచి।
సంతుష్టహృదయుఁడై చయ్యనఁబలికె।

ఇచ్చెదనడుగుమీ యింకొక్క వరము।
విచ్చలవిడినన్న విన్నవించెదనియె।
మెండుగాఁ గృపనిచ్చు మీవరంబునకు।
పాండవేయాగ్రణి ప్రాప్తుండుగాక।
యేనెవ్వఁ డనటన్న నీశుండుధర్మ।
సూనునిదప్పక చూచినయిప్పుడు।
పట్టినభక్తి నప్పాండవాగ్రజుఁడు।
పుట్టినహర్షాశ్రు పులకలతోడ।
ఘనశక్తిప్రణమిల్లి కణఁకనుతించె।
ప్రణతసురానీక! పాలితాలోక।
ఫణిపతిఁ గ్రైవేయ! పటురూపధేయ।
భర్గ! గుణోపేత! భావనాతీత।
నిర్గుణ! నిరవద్యనిగమాంతవేద్య।
అనివినుతించిన భవుఁడుధర్మ।
తనయునకధిక మోదమునవిట్లనియె।
ధరణీవరోత్తమ తప్పక నేను
మురవైరినీ సత్యమునకు మెచ్చితిమి।
అడుగుము వరమన్న నపుడుధర్మజుఁడు।
పుడమిపై నీరెండుభూరిసైన్యములు।
బ్రతికితొల్లిటియట్ల బలమందఁ జేయుము॥

డిదియ వరంబు నాకిచ్చుటయునిన।
సదయులై హరిహరుల్ సైన్యయుగంబు।
బ్రిదికించుటయు దంతిభటహయావలులు।
మిన్నకనిద్దురమేల్కని నట్లు।
జెన్నొందలేచెనా చతురంగబలము।
విజయుండునప్పుడా విష్ణుదేవునకు।
నిజభక్తిఁ బ్రణమిల్లి నిలిచి కేల్మొగిచి।
అపరాధి నజ్ఞాని నఘునమేతుఁడను।
కపటచిత్తుఁడనన్ను గాచిరక్షించు।
అనివిన్నవించిన నర్జును మోము।
గనుఁగొని కృష్ణుండు కౌఁగిట జేర్చి।
ఘనతరసంతోష కలితుఁడై యప్పుడు।
అర్జునుతోడ నిట్లనియెనో పార్థ।
దుర్జయరిపుసేనతో నీవుమీఁద।
నురుసంగరము గల్గుచున్నదిగాన।
పరభసవృత్తిఁ నీశరకౌశలంబు।
గట్టిగానెఱిఁగెదఁ గాకనీపట్టు।
బట్టితినింతియె పగయె నీమీఁదఁ।
గలుగునె నాకు నేకడలనీవెట్లు।
మెలఁగననైగిన నీమీఁదఁగోపంబు।

అనిధనంజయు భయమపుడుడిగించి।
ఘనతరసంతోష కలితుఁగాంచె।
మహిమతోనాశ తమఖ లిసహా భవుని
బహుముఖంబుల పద్మభవుఁడు నుతించె।
తనవేయుకన్నుల తనయుని మోము।
తనివోవఁ జూచె బృందారకవిభుడు॥
మునిసిద్ధ దేవసమూహంబులెల్ల।
వినుతించిరందంద వివ్వచ్చుఁ జూచి।
హరుఁడును బ్రహ్మాదులగు వారితోడ।
సరిగవేడుక రజతాచలంబునకుఁ।
పాండునందనుల ప్రియదనాదరించి।
పుండరీకాక్షుండు పోయె ద్వారకకు।
దారితశత్రుఁడా ధర్మజుండనుప।
రారాజుహస్తిపురంబున కరిగెఁ।
పాండవాగ్రజుఁడును పరగజయించి
పెంపుగా వహించె దారుణోద్భరము।
సునిశితమతి పాండుసుతులకు మ్రొక్కి।
తనసేనతో ఘటోత్కచుఁడంతనరిగె।
గాండీవిఁగొనియాడి గంధర్వవిభుఁడు।
దండిపుష్పకమెక్కి తనపురమరిగె।
మండితకీర్తి భూమండలంబేలె।

నివ్వసుంధరనొప్పు నీపుణ్యచరిత।
మెవ్వరుచదివిన నెవ్వరువినిన।
నాయురారోగ్య సముగ్రిలునగుదు।
రేయెడనై భవం బింపు పెంపొంది।
అనుచుసూతుండు శౌనకాద్యుత్తైనట్టి।
మునులకుసంతోషమున వినిపించె।
అనఘభూజా సరోహంసుని పేర।
సనకాదయోగీంద్ర సన్నుతు పేర।
దినవాయకాన్వయ దీపకు పేర।
నక్తంచరసమీరణ స్వామిపేర।
భక్తవత్సలుపేర బంధుకోదండ।
పీటికాభ్యంతర విలసితయుగ్మ।
వాటికు రాఘవేశ్వరు పేరు వెలయ।
జానకీవిభు పాదజలజ భృంగాయ।
మానమానసుండు తిమ్మయమంత్రిసుతుండ।
ధీసమన్వితుండు నాదిండ్ల శాసనుండు।
భాసురకీర్తిగోప పరిధానుండు।
చారుకృష్ణార్జున సంవాదమొనరం।
గారచియించె సత్కవులు నుతింప।
నేచియీకృతి ధరణీశుల సభల।
నాచంద్రతారార్కమై యొప్పుగాత॥

సంపూర్ణము.

శుద్ధపత్రిక

పుట	పం	తప్పు	ఒప్పు
3	3	పార్థవ	పార్థివ
,,	14	పొదవలు	పొదుపులు
4	16	బొదవ	బొదువ
6	10	తుంపురల	తుంపురుల
,,	16	భామరారాతి	భానురారాతి
7	20	లేమిని	లేమి
9	7	యుడము	యుద్ధము
13	16	కిన్నెర	కిన్నర
14	12	కాయు	కాయ
15	11	నాంస	నాథ
19	15	వ్య	దివ్య
,,	21	బుదులు	బుద్ధులు.
27	20	యంతయు	ఎంతయు
28	2	యేపటు	యేపట్టు
30	1	రుర్క్మిణి	రుక్మిణి
31	16	శార్జి	శార్ఙ్గి
33	7	కలికి	కలికిమెఱుంగు
,,	15	మొత్తైమై	మొత్తమై

పుట	పం	తప్పు	ఒప్పు
34	6	పండబై	పదంబై
35	18	వదన	వరద
40	14	సమ్మోదంబు.	సమ్మోదము
41	16	పొరిది	సొరిది
42	5	నానాహావ	నాహావ
43	1	రుచత	రుచిత
,,	6	గయుఁడచు	గయుఁడను
45	14	దాపది	ద్రాపది
46	14	జూచ్చిన	జొచ్చిన
47	2	వగ	పగ
48	15	విదంళిచు	పిడళించు
53	1	గష్టు	గృష్టు
,,	8	యరదంద	యరుదంద
57	10	లాగ్రిము	హాలాగ్రిము
,,	13	గొత	గొరిత
,,	16	అఘు	అలఘు
63	19	సరసిజాకుని	సరసిజాక్షుని